ప్రజాశక్తి
శుక్రవారం 23 డిసెంబర్ 2022 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

అభివృద్ధి పనులను పరిశీలించి రైల్వే జిఎం



శింగరాయకొండలో కార్మికులతో మాట్లాడుతున్న రైల్వే జిఎం

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

బాపట్ల, చినగంజాం రైల్వే స్టేషన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులు, రైల్వే లైన్ పనులను దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ గురువారం పరిశీలించారు. తొలుత బాపట్లకు చేరుకున్న జిఎంకు బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి స్వాగతం పలికారు. అనంతరం ప్లాట్ ఫారంపై ఏర్పాటు చేసిన లిఫ్ట్, రైల్వే రక్షక,ఇంజినీరింగ్ ఆఫీస్, కార్యాలయం,పలు భవనాలను జిఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను ఎమ్మెల్యే కోన రఘుపతి జిఎం దష్టికి తీసుకెళ్లారు. బాపట్ల రైల్వే స్టేషన్‌కు పడమర వైపు కూడా అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. వైద్యశాల, మెడికల్ కళాశాల భవన నిర్మాణాలు జరుగనున్న క్రమంలో జిల్లాలోని ఐదు నియోజకవర్గాల ప్రజలు బాపట్లకు రానున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా స్టేషన్‌ను అభివృద్ధి చేయాలన్నారు. జిటి ఎక్స్‌ప్రెస్, జనశతాబ్ది, పద్మావతి తదితర రైళ్లను బాపట్లలో ఆపాలని కోరారు. అనంతరం చినగంజాం–ఉప్పుగుండూరు మధ్య రొంపేరు కాలువపై నూతనంగా నిర్మించిన వంతెన, రైల్వే ట్రాక్‌ను జిఎం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌సి ఐజి రాజారామ్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

శింగరాయకొండలో..

శింగరాయకొండ : శింగరాయకొండ రైల్వే స్టేషన్ పరిధిలోని సోమరాజు పల్లి రైల్వే గేటు చేపట్టిన అభివృద్ధి పనులను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ పరిశీలించారు. ప్రత్యేక రైల్లో వచ్చిన జిఎం సోమరాజు పల్లి రైల్వే గేటు వద్ద నూతనంగా నిర్మిస్తున్న మూడో రైల్వే ట్రాక్ పనులు పరిశీలించారు. అనంతరం ట్రాక్ పనులు నిర్వహిస్తున్న రైల్వే కార్మికులతో సమావేశమయ్యారు. వారికి ఇస్తున్న జీతాలు, చేస్తున్న పని గురించి అడిగి తెలుసుకున్నారు. కార్మికుల కోసం ప్రత్యేక వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

శింగరాయకొండ రైల్వే స్టేషన్ నెలకొన్న సమస్యలను పరిష్కరించాని కోరుతూ ది కందుకూరు డివిజన్ ప్యాసింజర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొత్తూరు 2లో

రెండు జిల్లాల్లో సిఎం పర్యటన

- నేతలకు భవిష్యత్‌కు సంకేతాలేమిటి?
- చీరాల, పర్చూరు స్థానాల్లో స్పష్టత ఇచ్చిన సిఎం
- సీనియర్ నేత బాలినేని ప్రతిపాదనలకు ప్రాధాన్యత
- ప్రకాశం జిల్లాలో కొన్నిస్థానాలపై ఇంకా సందిగ్ధం



వివాహ రిస్పెషన్ వేడుకల్లో పాల్గొనేందుకు దర్శి వచ్చిన సిఎం జగన్ (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో పర్యటించారు. ఒకటి అధికారిక కార్యక్రమం కాగా..మరొకటి వివాహ రిస్పెషన్. ఈ రెండు కార్యక్రమాల కోసం ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో పర్యటించారు. కార్యక్ర మాలు యధాతథంగా జరిగి పోయాయి. వాటికి అనుకున్నంత రాజకీయ ప్రాధాన్యత లేదు. ఈ రెండు పర్యటనల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఆశావహులు అందరూ సిఎం ఎదుట హాజరయ్యారు.స్వాగతం పేరుతో హెలికాప్టర్ దిగేవద్దకు చేరుకుని ఆయన కంటపడేందుకు నానాతంటాలు పడ్డారు. పార్టీ సీనియర్ నేతల ద్వారా సిఎంను కలిశారు. జిల్లాల్లో ముఖ్యనేతలందరూ సిఎం ఎదుట క్యూ కట్టారు. అందరి ఉద్దేశం ఒక్కటే. ఎన్నికల్లో తిరిగి పోటీకి అవకాశం కల్పించాలన్నదే. కొందరు కొత్తగా సీట్లు ఆశిస్తుండగా..మరికొందరు ఇన్‌ఛార్జిలుగా కొనసాగుతూ పోటీకి స్పష్టత కోసం తిప్పలు పడటం కనిపించింది. ఏదేమైనా రెండు పర్యటనలు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసేవారికి కీలకంగా మారాయి. సిఎం నేతల భవిష్యత్‌కు ఎలాంటి సంకేతాలు ఇచ్చారన్నదే ఇపుడు చర్చగా మారింది. హెలిప్యాడ్ వద్ద గుసగుసలు జరిగాయంటున్నారు. ఇప్పటికే కొందరు తమకు టిక్కెట్‌పై స్పష్టత వచ్చిందనే చర్చలకు తెరలేపారు. ఏ నిర్ణయమైనా అధికారికంగా వెలువడితేనేని కొందరు చెప్పుకుంటున్నారు. ప్రధానంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఉన్న చీరాల విషయంలో స్పష్టత వచ్చినట్లు సమాచారం.ఇన్‌ఛార్జి కరణం వెంకటేశ్‌కు లైన్‌క్లియర్ అయినట్లు సమాచారం. హెలిప్యాడ్‌వద్ద సిఎం జగన్ ఈ విషయాన్ని వెంకటేశ్‌కు చెప్పినట్లు పార్టీవర్గాల్లో చర్చసాగుతోంది. పర్చూరుకు ఆమంచి కృష్ణమోహన్ వస్తారని, ఆ నియోజవకర్గ సమన్వయకర్త రావిరామనాథం బాబు, మండలస్థాయి నేతలకు సిఎం స్పష్టత ఇచ్చారనే చర్చ కూడా సాగుతోంది. చీరాల విషయంలో సీనియర్ నేత బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రతిపాదనకే సిఎం జగన్ ప్రాధాన్యత ఇచ్చారు. సీనియర్ నేత కరణం బలరాం ఇక్కడ ఎమ్మెల్యేగా తెలుగుదేశం నుంచి గెలిచి వైసిపిలోకి వచ్చారు. ఆయన కుమారుడికి ఇక్కడ టిక్కెట్ 2లో

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

- ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విప్లవం
- మంత్రి ఆదిమూలపు సురేష్
- విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



మాట్లాడుతున్న రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. యర్రగొండపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి సురేష్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న అంతరాలు తొలగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలిపారు. బతుకులు మారాలంటే తలరాతలు మారాలన్నారు. తలరాతలు మారాలంటే చదువు అనే ఒకే ఒక్క ఆస్తి ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేలా వైసీపీ ప్రభుత్వం చాలా కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు. అందులో భాగంగానే ప్రతి బడిలోనూ ఒక డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. పెత్తందారీ మనస్తత్వాలు ఉన్న వారిని అధికారంలోకి రాగానే చూసినప్పుడు బాధనిపిస్తుందని వ్యాఖ్యా నించారు. పెత్తం దారులు తమ పిల్లల్ని ఇంగ్లీష్ మీడియంలో చదివిస్తారని చెప్పారు. పేద పిల్లలకు ఇంగ్లీష్ మీడియంలో చదువులు చెప్పిస్తుంటే కోర్టులకు వెళతారు అంటూ సెటైర్లు వేశారు. అలాంటి పెత్తందారీ భావాలను బద్దలు కొడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవానికి తెరదీశామని చెప్పారు. చదువులో సమానత్వం ఉంటేనే ప్రతి కుటుంబం అభివద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.686 కోట్లతో 5.18 లక్షల ట్యాబ్‌లు విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు ఆయన వెల్ల డించారు. ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్నామని చెప్పారు. ఈ సంవత్సరం నుంచి 8వ తరగతిలోకి వచ్చే ప్రతి విద్యార్థికీ ట్యాబ్‌లు ఇస్తామని వివరి ంచారు. అందులో ఇంగ్లీషు, తెలుగులోనూ సబ్జెక్టులు ఉంటాయన్నారు. ట్యాబ్‌ల్లోని బైజూస్ కంటెంట్ సులభతరంగా అర్థం చేసుకునేందుకు ఉపకరిస్తుందన్నారు. ఇంటర్నెట్ లేకపోయినా ఆఫ్‌లైన్‌లో కూడా ఈ ట్యాబ్‌ల ద్వారా పాఠాలు వినేఅవకాశం ఉందన్నారు.ఆరో తరగతి నుంచి 12వ తరగతి వరకూ ప్రతి క్లాసులోనూ డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేయ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేతుమాధవన్, డిఇఒ విజయ భాస్కర్, ఎఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపి చైర్మన్‌మూర్తిరెడ్డి, ఎంపిపిలు దొంతా కిరణ్ గౌడ్, మందా లాజర్, కోట్ల సుబ్బారెడ్డి, జడ్‌పిటిసిలు విజయభాస్కర్, ఏరువ చలమారెడ్డి, మాకం జాన్‌పాల్, వాగ్యా నాయక్, తహ శీల్దారు రవీంద్రారెడ్డి, డిఎల్‌డిఒ సాయి కుమార్, ఎంఇఒలు ఆంజనేయులు, సామ్యూల్ జాన్, మస్తాన్ నాయక్, తులసి మల్లికార్జున నాయక్ పాల్గొన్నారు.

సోషల్ మీడియా, వెబ్‌సైట్ల ప్రభావం వల్లే

మహిళలపై అత్యాచారాలు,హత్యలు

ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి



మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి-చీరాల

సోషల్ మీడియా, వెబ్‌సైట్లు, సినిమా ప్రభావం వల్లే మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి తెలిపారు. చీరాల పట్టణంలోని ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం అనే అంశంపై గురువారం సెమినార్ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం నూతన మేధస్సును పెంపొందించే విధంగా ఉండాల న్నారు.. మీడియాలో మనకు అవసరమైన వాటిని పరిగణలోకి తీసుకోవాలన్నారు. అనవసరమైన వాటి జోలికి వెళ్లకూడదన్నారు. ఇంటర్నెట్ వ్యవస్థ మనం ఎదగటానికి కాని, దిగజారటానికి కాదని స్పష్టం చేశారు. అశ్లీల సైట్లను బ్యాన్ చేయాలని దేశవ్యాప్తంగా అనేకసార్లు ఉద్యమాలు జరిగిన విషయాలను గుర్తు చేశారు. విద్యార్థి నులు ఆత్మరక్షణ, మనోధైర్యాన్ని పెంపొందించుకొని ఆకతాయిల బారిన పడకుండా జాగ్రతలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ట్యాబ్ ద్వారా విద్యార్థులకు చెడు మార్గాలకు వైపు వెళ్లకుండా అరికట్టే చర్యలు తీసుకున్నారా లేదా అనే అంశంపై ఎక్కడా ప్రస్తావించకపోవడం సరికాదన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్ క్లాసుల పేరుతో ఇంటర్నెట్ మాయాజాలంలో పడకుండా చర్యలుతీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో అపరిచితుల పరిచయాల కారణంగా ప్రమాదాల బారీన పడి విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని తెలిపారు. ప్రమాదకరమైన యాప్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్య, బాలికల విభాగం జిల్లా సభ్యురాలు నాగలక్ష్మి, చీరాల పట్టణ కార్యదర్శి కుమార్, నాయకులు విగ్నేష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ కృష్ణకుమారి పాల్గొన్నారు.

రెండు జిల్లాల్లో సిఎం పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

విషయంపై మంత్రిగా ఉన్నపుడే బాలినేని స్పష్టత ఇచ్చారు. ఇక్కడ కరణం కుటుంబానికి ప్రాధాన్యత ఇస్తే మంచిదనే అభిప్రాయాన్ని సిఎం జగన్ ముందుంచారు. దీనిపై ఆమంచి కృష్ణమోహన్ అసంతృప్తిగా మారారు. చీరాల్లో నాయకత్వంపైనే బాలినేనితోనూ దూరం పెంచుకున్నారనే చర్చ ఉంది. ఏదేమైనా చీరాల విషయంలో కరణం కుటుంబానికే లైన్‌క్లియర్ అయింది. పార్టీ నిర్ణయం అధికారికంగా ప్రకటించే వరకూ కొంత ఉత్కంఠ కూడా కొనసాగే పరిస్థితి కనిపిస్తోంది.ఇక అద్దంకి విషయానికి వస్తే ప్రస్తుతానికి ఇన్‌ఛార్జి బాచిన చైతన్యకే ఆ స్థానం కేటాయించినట్లే. ఆయన పోటీకి అన్ని రకాలుగా సన్నాహాల్లో ఉన్నారు. చీరాల రాజకీయాలు, నిర్ణయాలు అద్దంకితో ముడిపడి ఉన్నాయి. చీరాల్లో ఏ నిర్ణయం జరిగినా అది ఇక్కడా చర్చకు దారితీస్తోంది. సిఎం జగన్ చుండూరు మండలంలో హెలిప్యాడ్ వద్ద చెప్పిన మౌకిక అంశాలు వెంటనే చర్చల్లోకి వచ్చాయి. ఇక దర్శిలోనూ నేతలు. ఆశావహులు క్యూకట్టారు. ఇక్కడేం చర్చలు సాగలేదు. దర్శిలో పోటీపైనే పోటాపోటీలు కనిపిస్తున్నాయి. ఇక్కడ ముగ్గురు కీలక నేతలు సీటు ఆశించడమే చర్చకు దారితీస్తోంది. ఎమ్మెల్యే మద్దిశెట్టి తిరిగి తనకే ఈ స్థానం దక్కుతుందనే ఆశతోనే ముందుకు సాగుతున్నారు. అందుకే ఆయన దర్శికి సిఎం జగన్‌కు రప్పించేందుకు అత్యంత ప్రాధా న్యతగా తీసుకున్నారు. ఒకసారి వాయిదా వేసినా మళ్లీ వెంటనే పెట్టుకుని సిఎం వచ్చేలా చేశారు. నియోజకవర్గం నుంచి తన వర్గం అనే వారందరినీ కదిలించేయత్నం చేశారు. ఇక జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ కూడా తన కుమారుడు శివప్రసాద్ రెడ్డితో హెలిప్యాడ్ వద్దకు వచ్చి సిఎంను కలిసివచ్చారు. హెలిప్యాడ్ నుంచి జడ్‌పి చైర్‌పర్సన్ చేయిపట్టుకుని నడిచారు. అక్కడ ఇరువర్గాలను సిఎం జాగత్తగా పట్టుకొచ్చారనే చర్చ ఉంది. ఇక్కడే గెలిచి గతంలో ఐదేళ్లు మంత్రిగా చేసిన శిద్దారాఘవరావు కూడా తనకుమారుడుతో కలిసి సిఎం జగన్ కలిశారు. అయితే ఇక్కడ సిఎం జగన్ ఎవరికి ఏ సంకేతం ఇచ్చారనేది స్ఫష్టత లేదు. అందరూ ఆశావహులుగానే ఉన్నారు. కొండపి, సంతనూతలపాడు, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి స్థానాలపైనా చర్చోపచర్చలు సాగుతున్నాయి.

అభివృద్ధి పనులను పరిశీలించి రైల్వే జిఎం

(మొదటి పేజీతరువాయి)


విజయ్ కుమార్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌కు వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా టంగుటూరు రైల్వే స్టేషన్ అభివద్ధి కమిటీ సభ్యులు బొడ్డు సతీష్, నూక తోటి పేరయ్య ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రం జనరల్ మేనేజర్‌కు అందజేశారు.

సంక్షేమ పథకాల్లో దేశంలోనే రాష్ట్రం ముందంజ

సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకరబాబు

ప్రజాశక్తి-చీమకుర్తి

సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనుల అమలులో దేశంలోనే రాష్ట్రం ముందు ఉందని ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకర్ బాబు తెలిపారు. చీమకుర్తి క్రిష్టియన్‌పాలెంలో కౌన్సిలర్ గంగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభపై ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకర్ బాబు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభపై సాంస్రృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ చల్లా అంకులు,జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు,కౌన్సిలర్లు సోమాశేషాద్రి, మేకల యల్లయ్య, ఓబులరెడ్డి,ఎస్‌కె. బాషా, రాజసులోచన, పేరం శ్రీను, పి. సుబ్బారావు పేర్కొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధాకరబాబు

వికలాంగుల హక్కుల చట్టం అమలు చేయాలని మంత్రికి వినతి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వికలాంగుల హక్కుల చట్టం 2016ను పటిష్టంగా అమలు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య కోరారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్‌కు 2016 వికలాంగుల హక్కుల చట్టం తెలుగు అనువాద పుస్తకాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ వికలాంగులను వైకల్యం పేరుతో దూషించినా, వారిని అవమానించినా, వారిపై దాడులు చేసినా, వికలాంగుల సహాయ పరికరాన్ని ధ్వంసం చేసినా వికలాంగుల చట్టం 2016 అనుసరించి సెక్షన్ 92 ప్రకారం 6 నెలల నుంచి 5 సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తారని తెలిపారు. వికలాంగుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి వికలాంగులపై దాడులను అరికట్టాలని కోరారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గంలో వికలాంగుల హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని పోలీస్, రెవెన్యూ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు చేదూరి. సుధాకర్, పి.పెద్ద పాలంకయ్య, కె. కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రాగసముద్రంలో 'ఇదేంఖర్మ'

తర్లుపాడు : మండల పరిధిలోని రాగసముద్రం గ్రామంలో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల నారాయణ రెడ్డి ఇంటింటికీ తిగిరి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు

నేమ్ చేంజ్.

నా పేరు పోకూరి వెంకట సురేంద్ర కుమార్ తండ్రి వెంకట సుబ్బారావు కరేడు గ్రామం ఉలవపాడు మండలం పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. నా ఒరిజినల్ పేరు సర్టిఫికెట్ల ప్రకారం పోకూరి వెంకట సురేంద్ర కుమార్ గానే ఉన్నది. అయితే ఇక్కడ పోలకూరి వెంకట సురేంద్ర కుమార్ గా ఉన్నది నా ఒరిజినల్ పేరు ప్రకారం పోకూరి వెంకట సురేంద్ర కుమార్ గా ధ్రువీకరించాలని కోరుతున్నాను

డాక్యుమెంట్ పోయినది

ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం, చెరుకూరు గ్రామ పంచాయితీలోని పెరిగిపాలెం గ్రామానికి చెందిన **కుంకు వెంకట రావు,** తండ్రి **కొండయ్య** కు చెందిన డాక్యుమెంట్ పోయినది. కందుకూరు నుండి పొన్నలూరు వెళ్తుండగా పొలం కు సంబంధించిన **డాక్యుమెంట్ నెం.2634/2005** కి చెందిన డాక్యుమెంట్ పోయినది. దొరికినవారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
కుంకు వెంకట రావు
తండ్రి **కొండయ్య**
పెరిగిపాలెం గ్రామం, పొన్నలూరు మండలం,
ప్రకాశం జిల్లా.
సెల్: **70931 28192.**

డాక్యుమెంటు పోయినది

ప్రకాశం జిల్లా, దరిశి మండలం, దరిశికి చెందిన పిచ్చాల లక్ష్మీనారాయణరెడ్డి తండ్రి కాశిరెడ్డికి చెందిన సర్వే నెం. 902/3రులో య. 0.05 సెంట్లు ప్లాటు తాలూకా డాక్యుమెంటు పోయినది. డాక్యుమెంటు నెంబరు 2571 తేది 11-05-2022 న దరిశి సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో రిజిష్టరు నా పేరు మీద అయినది. ఆ ఒరిజినల్ డాక్యుమెంటు తేది 10-12-2022న పొదిలి రోడ్ లోని తన ఇంటి వద్ద నుండి జిరాక్స్ కోసం వస్తుండగా మార్గమధ్యంలో పోయినది. డాక్యుమెంటు దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు ఇవ్వవలసి నదిగా కోరుచున్నాము.

ఇట్లు
పిచ్చాల లక్ష్మీనారాయణరెడ్డి తండ్రి కాశిరెడ్డి
గాంధీ నగర్, పొదిలి రోడ్, దరిశి,
దరిశి మండలం, ప్రకాశం జిల్లా.
సెల్ : **76610 81466**

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కందుకూరు
ఓ.ఎస్.నెం.105 / 2005

యగటేల నారాయణ - వాది
వర్సెస్
కోలా రమణయ్య
మరియు ఇతరులు - ప్రతివాదులు

నోటీసు

ఆర్4: **కోలా వెంకటేశ్వర రావు,** తండ్రి (లేట్) **రమణయ్య,** హిందూ, వయస్సు 54 సం॥లు, ఎ.ఇ. హౌసింగ్ బోర్డు, సి.ఎస్.పురం గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా. ఆంధ్రప్రదేశ్

పైన తెలిపిన పిటిషన్‌ను వాది ప్రతివాదిపై దాఖలు చేసియున్నారు. మరియు మీ హాజరు నిమిత్తపై పైపిటిషన్‌ను **తేది: 27-12-2022** న వాయిదా వేసియున్నారు. కావున మీరు నేరుగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా కాని **తేది: 27-12-2022** న హాజరై మీ వాదనలను తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున కోర్టు వారు తీర్మానించెదరని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వి. సులోచన
వాదితరపు న్యాయవాది
కందుకూరు, సెల్ నెం.**77310 71818**

ప్రకటన

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా నా క్లైంట్ అయినటువంటి కందుల నాగార్జున 10వతరగతి మార్కు మెమోలో పేరు కందుల నాగార్జున సరిగానే నమోదు అయినది. కాని వారి తండ్రిగారి పేరు స్థానములో కందుల వెంకట సుబ్బయ్యగా ముద్రించ వలసివుండగా పొరపాటున కందుల చిన్న వెంకటేశ్వర్లు అని ముద్రణజరిగినది. సదరు పేరు వారి తాతగారిది ఆయివున్నది. కనుక సవరణ కొరకు గెజిట్ నోటిఫికేషన్ లో సరిచేసుకొన్నారు రికార్డ్ నెంబరు (1270) మరియు గెజిట్ నెంబరు (1617) ప్రకటన దాఖలు చేసుకొనుచున్నందున నా క్లైంట్ తండ్రి గారి పేరు యిక ముందు "కందుల నాగార్జున తండ్రి వెంకట సుబ్బయ్య"గా పరిగణించబడును. కనుక ఎవరికైన అభ్యంతరములు వున్నయెడల తెలియచేయవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు
Advocate
Neelam Sankara Rao, MA, BL
Neelam Srinivasa Rao,
5/1 Nallacheruvu, GUNTUR A.P.
High Court of A.P

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, కాజ గ్రామ కాపురస్తుడు తాడిబోయిన సుబ్బారావు గారి కుమారుడు తాడిబోయిన శివరామయ్య గారి నుండి సంజాయిషీ పొంది ఇచ్చు బహిరంగ ప్రకటన.

నా క్లయింటు ది.29-4-1968వ తేదీన బాపట్ల (గుంటూరు) జిల్లా, రేపల్లె మున్సిపల్, 9వ వార్డు కాపురస్థులు మేకా అంజయ్య గారి భార్య (1) సరోజిని, వీరి కుమారుడు (2)శివ శంకరరావు గారి వద్ద నుండి ఈ దిగువ షెడ్యూలు దాఖలా మాగాణి భూమిని క్రయంపొంది నా క్లయింటు పేరిటకు శ్రీ రేపల్లె సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం.1495/1988రు గా రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజుగా రిజిష్టరు పొంది యున్నాడు. సదరు ఒరిజినల్ దస్తావేజు నెం:1495/1988 ను ప్లాస్టిక్ కవర్ సంచిలో పెట్టుకొని ఇసుకపల్లిలో నా క్లయింటు చుట్టాల ఇంటి నుండి బయలు దేరి తన గ్రామం వెళ్ళుటకు ది.12-12-2022న ఉదయం 10 గం.లకు రేపల్లె ఆర్.టి.సి బస్టాండుకు వెళ్లి బస్సుకోసం ఆగి కూర్చొని ఇంతలో బస్సు వచ్చేటప్పటికి సదరు ఒరిజినల్ దస్తావేజు వున్న ప్లాస్టిక్ కవర్ ను ప్రక్క కుర్చిలో పెట్టి మర్చిపోయి గుంటూరు వెళ్లు బస్సు వచ్చేసరికి ఆ బస్సు ఎక్కి గుంటూరుకు వచ్చి చూసుకొనగా సదరు ఒరిజినల్ దస్తావేజు వున్న కవర్ కనిపించక పోవుట వలన తిరిగి రేపల్లె బస్టాండ్‌కు వెళ్లి చూడగా కనిపించలేదు. నా క్లయింటు సదరు ఒరిజినల్ దస్తావేజు వున్న ప్లాస్టిక్ కవర్ కోసం రేపల్లె బస్టాండ్, బస్టాండు చుట్టు ప్రక్కల ఎంత విచారించినను కనిపించలేదు. నా క్లయింటుకు సంబంధించిన ఈ దిగువ షెడ్యూలు దాఖలా దస్తావేజు నెం.1495/1988, S.R.O. రేపల్లె గలది ఎవ్వరికైననూ దొరికిన యెడల నాకు గాని, నా క్లయింటుకు గాని అందచేయవలసినదిగా కోరుచున్నాను. ఒకవేళ సదరు దస్తావేజు ఎవ్వరికైనా దొరికిన, నాకు గాని, నా క్లయింటుకు గాని తెలియచేయక దుర్వినియోగము చేసిననూ మరియు సదరు దస్తావేజుపై ఎవ్వరికైనా ఎటువంటి లావా దేవిలు జరిపినా నా క్లయింటు చట్ట రీత్యా తీసుకొను యావత్ సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

షెడ్యూలు:- గుంటూరు డి. (బాపట్ల డి.) రేపల్లె సబ్‌డి. రేపల్లె మండలం, ఉప్పూడి గ్రామం, ఉప్పూడి గ్రామ పంచాయితీ ఏరియాలో డి.నెం.39/1 మరియు డి.నెం.39/2 లో గల య.3-42 సెంట్లులో గల య.0-30 సెంట్లు మాగాణి భూమికి హద్దులు:- తూర్పు:వరగళ్ల నాంచారయ్య భూమి, దక్షిణం: ఉగ్గం భవాని పద్మజా భూమి, పడమర:మేకా శ్రీనివాసరావు భూమి, ఉత్తరం:కరేటి సామ్రాజ్యం భూమి, ఈ హద్దుల మధ్య వున్న య.0-30 సెంట్లు మాగాణి భూమి.

మంగళగిరి,
తేది:21-12-2022

తాడిబోయిన రోశయ్య, B.A.,LL.B
న్యాయవాది,
మంగళగిరి-522503, గుంటూరు జిల్లా,
సెల్.నెం:9396814435.

దాావా సమన్లు
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS : 264 /2022

Between
కాల్లా వెంకట నారాయణ ..వాది
మరియు
మువ్వల సుబ్రమణ్యం ... ప్రతివాది
To
మువ్వల సుబ్రమణ్యం
S/O లేటు ఆంజనేయులు
డోర్ నెం. 12-31, పర్చూరు. పర్చూరు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది. 28-12-2022 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని ఎడల మీ పరోక్షమునందు దావాను విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది : 28-12-2022

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH.శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

IA నోటీసు
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA 544/ 2022 in OS 264/2022

Between
కాల్లా వెంకట నారాయణ ..పిటీషనరు
మరియు
మువ్వల సుబ్రమణ్యం ... రెస్పాండెంటు
To
మువ్వల సుబ్రమణ్యం
S/O లేటు ఆంజనేయులు
డోర్ నెం. 12-31, పర్చూరు. పర్చూరు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు గల పిటీషను మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది. 28-12-2022 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని ఎడల మీ పరోక్షమునందు పిటీషను విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది : 28-12-2022

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH.శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

దస్తావేజులు పోయినవి

గుంటూరు జిల్లా, గుంటూరు వాస్తవ్యరాలు కందుకూరి వీరలక్ష్మి భర్త సుబ్బారావు కు చెందిన ఒరిజినల్ స్థిరాస్తి దస్తావేజులు స్వగ్రామ మైన జె. పంగులూరు మండలం, కోటపాడు గ్రామానికి ఈ బుధవారం గుంటూరు నుండి బస్సులో అద్దంకి వస్తున్న సమయంలో బస్సు దిగి చూడగా సంచి కనబడలేదు. ఈ సంచిలో 3523/2015 స్థిరాస్తి దస్తావేజులు కూడా కనుపడలేదు. దస్తా వేజులు దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియపరచగలరు.

ఇట్లు
కందుకూరి వీరలక్ష్మి భర్త సుబ్బారావు
సెల్ నెంబర్ **6300327596**

బహిరంగ వేలం ప్రకటన
మైలవరం గ్రామపంచాయతీ, అద్దంకి మండలం, బాపట్ల జిల్లా

మైలవరం గ్రామపంచాయతీలో పంచాయితీ పరిధిలోని పంట చెరువు నందు చేపలు వేసి పెంచి పట్టుకొనుటకు హక్కును1432, మరియు1433 ఫసలీలకు శ్రీయుత డివిజనల్ పంచాయితీ అధికారి చీరాల డివిజన్ వారి ఉత్తర్వులు ప్రకారం తేది 29.12.2022 న ఉదయం 11.00 గంటలకు మైలవరం గ్రామపంచాయతీ కార్యాలయము నందు బహిరంగ వేలం నిర్వహించబడును. పాటదారులు 20000 రూపాయలు అడ్వాన్స్ చెల్లించి పాటలో పాల్గొనవలెను. వివరములకు ఆఫీసు పని చేయు వేళయందు గ్రామపంచాయతీ కార్యాలయము నందు సంప్రదించవలెను.

ఎం.అనిల్ కుమార్ — **పి.శ్రీనివాసరావు**
సర్పంచ్ — పంచాయితీ కార్యదర్శి
మైలవరం — మైలవరం

ప్రజాశక్తి 3
శుక్రవారం 23 డిసెంబరు 2022



రేషన్ బియ్యం లోడుతో పట్టుబడిన లారీ

వెయ్యి బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-మార్కాపురంరూరల్: మార్కాపురం పట్టణంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్లో గల మార్కాపురం శాసనసభ్యుడి అనుచరుడైన పత్తి కృష్ణ ఫ్యాక్టరీ నుంచి అక్రమంగా తరలిస్తున్న సుమారు 1000 బస్తాల రేషన్ బియ్యంను మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్ గురువారం అర్ధరాత్రి దాడి చేసి పట్టుకున్నారు. గత కొంతకాలంగా మార్కాపురం కేంద్రంగా రేషన్ బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్నారని సమాచారం.



ఉన్నత పాఠశాల విద్యార్థినులకు ట్యాబులు పంపిణీ చేస్తున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-అద్దంకి

విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవాలంటే మంచి విద్యతో పాటు సాంకేతికత పరిజ్ఞానం కూడా అవసరమని భావించిన సిఎం జగన్ బైజుస్ కంటెంట్ ట్యాబుల పథకాన్ని ప్రవేశపెట్టారని నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. బుధవారం ప్రకాశం బాలికల ఉన్నత పాఠశాలలో బైజుస్ కంటెంట్ ట్యాబుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు వైసిపి అద్దంకి మండల అధ్యక్షులు, వైస్ ఛైర్మన్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మున్సిపల్ కౌన్సిలర్స్, కో-ఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్‌ఛార్జిలు మరియు వివిధ హోదాలలో నియోజకవర్గ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-పొదిలి

మండల పరిధిలోని ఈగలపాడు గ్రామానికి చెందిన రైతు మేడం యలమందారెడ్డి(46) అప్పుల బాధ తాళలేక బుధవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ కె మల్లికార్జున తెలిపారు. మృతుడి భార్య ధనలక్షమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-బేస్తవారిపేట

బేస్తవారిపేటలోని 7వ నంబరు అంగన్‌వాడీ కేంద్రాన్ని పంచాయతీ సర్పంచి డాక్టర్ బుద్ధుల ఆశ్రిత జ్యోతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం నుంచి పంపిణీ మెనూ గురించి వివరాలను సెంటర్ నిర్వాహకురాలు రూత్ కుమారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నరేంద్ర కుమార్ పాల్గొన్నారు.

స్వయం ఉపాధి యూనిట్లు పరిశీలన

ప్రజాశక్తి-మద్దిపాడు

ప్రధాన మంత్రి ఆహార సూక్ష్మ శుద్ధి కర్మాగారాల పథకం ద్వారా మంజూరు చేసిన యూనిట్లను జాతీయ మిషన్ మేనేజర్ సౌరవ్ లోకేష్, సెర్ఫ్ అధికారి కేశవ్ కుమార్ గురువారం సందర్శించారు.

పంచాయతీ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

గత 5 నెలల జీతాలు ఇవ్వాలని కోరుతూ ఇంకొల్లు గ్రామ పంచాయతీ కార్మికులు గత రెండు రోజులుగా ఇంకొల్లులో ధర్నా నిర్వహిస్తున్నారు. గురువారం రోజు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు జి ప్రతాప్‌కుమార్ మాట్లాడుతూ కరోనా కొత్త వేరియంట్ వస్తున్న నేపథ్యంలో మేజర్ పంచాయతీలో ఇలా జీతాలు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బంది పెట్టటమేమిటని ప్రశ్నించారు. ప్రతి నెల పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండో రోజు జరిగిన రిలే దీక్షకు రైతు సంఘం టిడిపి పట్టణ నాయకులు పి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త పొన్నగంటి జానకి రామారావు, సిఐటియు నాయకులు వలేరు మార్కు, ప్రసాదు, రమేష్ మద్దతు ప్రకటించారు. ప్రదర్శనలో సిఐటియు మండల కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు, కార్మికులు నల్లపు రంగారావు, టి రఘువెంకట్రావు, కోటేశ్వరరావు, కాలేబు, బాబూరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఇంకొల్లులో నిరసన ప్రదర్శన చేస్తున్న పంచాయతీ కార్మికులు

ఏల్చూరులో వరి పంట ధ్వంసం

రూ.25 వేల ఆస్తి నష్టం ● రహదారి విషయంలో వివాదమే కారణం

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరు గ్రామంలో రూ.25 వేల విలువ చేసే వరి పంటను ధ్వంసం చేశారు. అన్నదమ్ముల మధ్య ఉన్న రహదారి వివాదమే ఈ ఘటనకు దారితీసింది. వివరాలిలా ఉన్నాయి. ఏల్చూరుకు చెందిన ముత్యాల తిరుమలయ్య, అతడి తమ్ముడు ముత్యాల ఆదినారాయణ ఇరువురు మధ్య పొలంలోని రహదారి విషయంలో గత ఏడాదిగా మనస్పర్ధలు నెలకొని ఉన్నాయి. పొలానికి వెళ్లే రహదారి విషయంలో గతంలో వీరిరువురి కుటుంబాల మధ్య ఘర్షణలు కూడా జరిగాయి. దీంతో పోలీస్ స్టేషన్లో కూడా కేసులు నమోదయ్యాయి. గురువారం ఉదయం పొలంలో ఎవరూ లేని సమయంలో ముత్యాల ఆదినారాయణ తన ట్రాక్టర్‌తో తిరుమలయ్య పొలం మూడున్నర ఎకరాల పెట్టున ఉన్న కోతకు వచ్చిన వరి పంటను ట్రాక్టర్‌తో ధ్వంసం చేశాడని, దీంతో రూ.25 వేల ఆస్తి నష్టం జరిగిందని ముత్యాల తిరుమలయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. తమ్ముడు ఆదినారాయణను కఠినంగా శిక్షించి తనకు న్యాయం చేయాలని తిరుమలయ్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.



దిగాలు పడిన రైతన్న

మార్టూరు సిఐగా థెరిసా ఫిరోజ్

ప్రజాశక్తి-మార్టూరు రూరల్



మార్టూరు సర్కిల్ నూతన సీఐగా షేక్ థెరిసా ఫిరోజ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో సీఐగా పనిచేసిన ఐ ఆంజనేయరెడ్డి ఐదు నెలలైనా కాకముందే ఆకస్మికంగా బదిలీ కావడంతో అయన స్థానంలో గుంటూరు జిల్లా సిఐడి విభాగంలో సిఐగా విధులు నిర్వహిస్తున్న ఫిరోజ్‌ని మార్టూరు సీఐగా ప్రభుత్వం నియమించింది. 2007 బ్యాచ్‌కి చెందిన షేక్ థెరిసా ఫిరోజ్ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో సీఎస్ పురం, అర్ధవీడు, గిద్దలూరు, వేటపాలెం, చినగంజాం, కనిగిరిలో ఎస్ఐగా విధులు నిర్వహించారు. అనంతరం సీఐగా పదోన్నతి పొంది ఎసిబిలోను, గుంటూరు లాలాపేట సీఐగా పని చేసిన అనంతరం సిఐడీ విభాగంలో విధులు నిర్వహించి మార్టూరు సీఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రానైట్ రవాణా చేసే అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుం టామని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిపై చర్యలు తప్పవని అన్నారు. మార్టూరు నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన థెరిసా ఫిరోజ్‌ను సర్కిల్ పరిధిలోని పర్చూరు, యద్దనపూడి, మార్టూరు ఎస్ఐలు జి వెంకటేశ్వరచౌదరి రత్నకుమారి, రవీంద్రారెడ్డి అభినందించారు.

సమన్వయంతో పనిచేయాలి: ఎంపిపి అంజమ్మ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు: గ్రామ సచివాలయాల్లోని కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేయాలని ఎంపిపి నలమలపు అంజమ్మ తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను తెలుసుకొని ఇరువురూ సమన్వయంతో మెలిగి పరిష్కారానికీ కృషి చేయాలని అన్నారు. ఫాగింగ్ మిషన్ల ఉపయోగంపై కంపెనీ ప్రతినిధులు కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వేణుకుమారి, నలమలపు కృష్ణారెడ్డి వివిధ గ్రామాల కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

హాకీ బాలబాలికల జిల్లా జట్లు ఎంపిక

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

ప్రకాశం జిల్లా గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హాకీ అండర్ 14, 17 బాలబాలికల జిల్లా జట్లను గురువారం ఎంపిక చేశారు. అండర్ 14 బాలికల జట్టులో టి నందిని, టి సాయి, శ్రీవాణి, టీ కావ్య, ఏ సుహర్షిత, ఎస్‌కే ఆయేషా, టీ శృతి, ఏ లోహిత మైనంపాడు విద్యార్థులు కాగా కె అసిన్య (మంగమూరు), కీర్తి (చీమకుర్తి), ఎస్డి అక్షా, సాయి జశ్విత, పి నౌరిన్, టీ లోహిత (కనిగిరి), ఓ మాన్య సాయి, వి ఇందుమతి, కే సుధారాణి, ఎంఎంవి పాలెం ఎంపికయ్యారు. బాలుర జట్టులో జి ఆదిత్య, డి అశోక్, టి రామ్ చరణ్, జి కైలాష్ కుమార్, కె చరణ్ కుమార్, ఏ వెంకట హర్ష, టీ చందు, బి గౌతమ్ శంకర్ (మైనంపాడు) కాగా ఏం షాలెంరాజు (ఎన్నూరు) టి రుద్రతేజ, ఎం సాయి దీపక్, ఆర్ రవితేజ (చీమకుర్తి), ఎన్ బాలు (కనిగిరి) పవన్ కుమార్ (వెలుగొండ) అశోక్ కార్తీక్ (తాడివారిపల్లె)కార్తీక్ గోనుగుంట ఎంపికయ్యారు.

అండర్ 17 బాలికల విభాగంలో పూజిత గీతాసాయి వైష్ణవి, భవ్యశ్రీ అంజనాదేవి, కమురున్, నాగవేణి, శ్రీలక్ష్మి, వైష్ణవి, అనిత (మైనంపాడు) కాగా కావేరి, లతిక, తిరుమల (కనిగిరి), నాగ శివ అపర్ణ (చీమకుర్తి), నందిని గురుశాంతి (తాడివారిపల్లె)కు చెందినవారు. బాలుర విభాగంలో విజయరాజు మల్లికార్జున ప్రేమ్‌కుమార్ రోహిత్ బాలాజీ కామిన్ రూపస్ యువరాజు (మైనంపాడు) కాగా శివ సాయిచరణ్ శివమణి వెంకట దుర్గాసాయి (గోనుగుంట) గణేష్ అమేష్ బాలచంద్ర (చీమకుర్తి) వెంకట రవీంద్ర నరేంద్ర (తాడివారిపల్లి) మురళి (వెన్నూరు) వినయ్ కుమార్ (వెలుగొండ) జావిద్ బాషా (కందుకూరు) ఎంపికైనట్లు స్కూల్ గేమ్స్ సెక్రెటరీ సీహెచ్ సుబ్బారావు తెలిపారు. ఎంపికలో పిఈటి రవికుమార్, పిడికె వనజ, రాజశేఖర్, చంద్రశేఖర్, పి రవి, మాధవీలత, మణికుమార్, శ్రీదేవి, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో మొబైల్ షాపు దగ్ధం

ప్రజాశక్తి-గిద్దలూరు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మొబైల్ షాప్ దగ్ధమైన సంఘటన పట్టణంలోని గణేష్ నగర్‌లోని చిన్న మార్కెట్ వద్ద గల ఎంఎంఆర్ మొబైల్స్‌లో గురువారం ఉదయం జరిగింది. మొబైల్ షాప్ యాజమాని షేక్ మున్నా తెలిపిన వివరాల ప్రకారం మొబైల్‌షాప్‌లో మంగళ, బుధవారాలలో ఎలక్ట్రికల్ వర్క్ చేయించానని, ఎలక్ట్రీషియన్ విధులు సరిగా నిర్వర్తించక పోవడం వల్లనే ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని అన్నారు. గురువారం తాను షాప్ తెరవలేదని, చుట్టు పక్కల వారు షాప్ నుంచి పొగలు వస్తున్నాయని సమాచారం అందించడంతో తాను షాప్ వద్దకు చేరుకొని ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించానని పేర్కొన్నారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది మంటలు అదుపు చేసేలోపలే జరగాల్సిన నష్టం జరిగిపోయిందని అన్నారు. సుమారు 8 లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ ఘటనలో ఫైర్ స్టేషన్ అధికారి తోట హరిబాబు, ఫైర్ సిబ్బంది పాల్గొని మంటలు అదుపు చేశారు.



గాయపడిన అమ్మమ్మ, మనవడు

డివైడర్‌ను ఢీకొన్న బైక్: ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

బైక్ అదుపుతప్పి డీవైడర్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడిన ఘటన మార్టూరు పట్టణంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై గురువారం చోటుచేసుకుంది. 108 సిబ్బంది నాగేశ్వరమ్మ, నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని వలపర్ల గ్రామానికి చెందిన శివాలయం పూజారి కంఠంరాజు సుబ్బరాయశర్మ అనురాధ దంపతుల కుమారుడైన సంతోష్ మల్లికా కృష్ణమూర్తి విజయవాడలో సివిల్స్ సర్వీస్‌కు కోచింగ్ తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో గుంటూరులో ఉంటున్న తన అమ్మమ్మ అయిన కొండకావూరి సుశీలతో కలిసి స్వగ్రామం వలపర్లకు బైకుపై వెళుతున్నారు. వీరి బైక్ మార్టూరు పట్టణంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షతగాత్రులను మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-టంగుటూరు



మండలంలోని నరారారెడ్డి పాలెం రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని రైల్వే పోలీసులు గుర్తించారు. మృతుడి వయసు 45 సంవత్సరాలు ఉంటుందని, బ్లూ కలర్ జీన్స్ ప్యాంటు, ముదురు నీలం రంగు షర్టు శరీరంపై ధరించి ఉన్నట్లు తెలిపారు. మతుడి వద్ద ఎలాంటి ఆధారాలూ లభించలేదని, మృతదేహాన్ని గుర్తుపట్టిన వారు రైల్వే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఒంగోలు జిఆర్‌పి ఎస్ఐ పి వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



జెసి కె శ్రీనివాసులును అభినందిస్తున్న జిల్లా కలెక్టర్

జేసీ శ్రీనివాసులుకు జాయింట్ సెక్రటరీ హోదా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా సంయుక్త కలెక్టర్‌గా పని చేస్తున్న డాక్టర్ కె శ్రీనివాసులుకు జాయింట్ సెక్రటరీ హెూదా కల్పిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీచేసింది. ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడగానే జేసీ శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ కె విజయ కృష్ణన్‌ను కలెక్టర్ ఛాంబర్‌లో కలిశారు. అనంతరం జెసికి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ కోరారు.



ధర్నాలో పాల్గొన్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు, కార్యకర్తలు

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు పేర్కొన్నారు. గురువారం బాపట్ల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జరిగిన ధర్నా కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగ కార్మికులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలన్నిటినీ తక్షణమే చెల్లించాలని అన్నారు. పెండింగ్‌లో పెట్టిన ఓటి బకాయిలను రోజువారి బస్సు క్యాష్ నుంచి చెల్లించాలని అన్నారు. జిహెచ్‌ఎస్ సాధనలో ఆర్టీసీ సిబ్బందికి వైద్యాన్ని పునరుద్ధరించి అకాల మరణాలను ఆపాలని కోరారు. ఆర్టీసీకి కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, దశలవారీగా అద్దె బస్సుల స్థానంలో ఆర్టీసీ బస్సులను వేయాలని అన్నారు. విద్యుత్ బస్సులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని ఆర్టీసీ బస్సులకు ఇవ్వాలని పేర్కొన్నారు. ఔట్‌సోర్సింగ్ డ్రైవర్ల నియామకానికి స్వస్తి పలకాలన్నారు. మహిళా ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుమల రెడ్డి సురేష్, శామ్యూల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సచివాలయ సిబ్బందికి సూచనలిస్తున్న ప్రత్యేక అధికారి విలియమ్స్

సత్వర సేవలు అందించాలి

ప్రజాశక్తి-రేపల్లె: ప్రజలకు సచివాలయ ఉద్యోగులు సత్వర సేవలను అందించాలని మండల ప్రత్యేక అధికారి విలియమ్స్ అన్నారు. సచివాలయాల పనితీరు, పాఠశాలల్లో అమలౌతున్న జగనన్న గోరుముద్ద, అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన కార్యక్రమంలో భాగంగా చాట్రగడ్డ, బేతపూడి గ్రామాలలో గురువారం నిర్వహించిన తనిఖీలలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో ప్రభుత్వ కార్యాలయాలకు పట్టణాలకు గ్రామీణులు పరుగులు పెట్టాల్సిన పరిస్థితులు నెలకొనేవన్నారు. సచివాలయాల ఏర్పాటుతో తాము నివసించే ప్రాంతాలలోనే సేవలు పొందే అవకాశం కల్పించబడిందని అన్నారు. ప్రజలు అందించే అర్జీలను స్వీకరించి సేవలను త్వరితగతిన అందించాలని పేర్కొన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ.33.50 కోట్లతో బడ్జెట్ ఆమోదం

చైర్ పర్సన్ జంజనం శ్రీనివాసరావు అధ్యక్షతన చీరాల మున్సిపల్ బడ్జెట్ సమావేశం

ప్రజాశక్తి-చీరాల, బాపట్ల జిల్లా

చీరాల పురపాలక సంఘ బడ్జెట్ సమావేశం చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అధ్యక్షతన గురువారం కౌన్సిల్ హాలులో జరిగింది. ఈ సమావేశంలో 2023-24 సంవత్సరానికి రూ.33.50 కోట్ల అంచనాలతో రూపొందించిన బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. 2022-23 సంవత్సరానికి సవరించిన బడ్జెట్ అంచనాల ముగింపు నిల్వ రూ.854.31 కోట్లను 2023-24 సంవత్సరానికి ప్రారంభ నిల్వగా తీసుకున్నారు. వివిధ పద్దుల ద్వారా రూ.24.96 కోట్ల మేర జమలు వస్తాయన్న అంచనాలతో ప్రారంభ నిల్వతో కలిపి మొత్తం రూ.33.50 కోట్ల అంచనాలతో బడ్జెట్‌ను ఆమోదించారు. అందులో ఆస్తి పన్ను ద్వారా రూ.12 కోట్లు, ఖాళీస్థలాల పన్నుల ద్వారా రూ.35 లక్షలు, స్టాంపు డ్యూటీ సర్‌చార్జి ద్వారా రూ.కోటి 85 లక్షలు, ప్రకటనల పన్ను ద్వారా రూ.45 లక్షలు, ట్రేడ్ లైసెన్స్‌ల ద్వారా రూ.35 లక్షలు, మార్కెట్ షాపు రూముల ద్వారా రూ.కోటి 97 లక్షలు, వాటర్ చార్జీల ద్వారా రూ.90 లక్షలు, పట్టణ ప్రణాళికా విభాగం ద్వారా రూ.70 లక్షలు, డిపాజిట్లు, అడ్వాన్స్‌ల ద్వారా రూ.55.45 లక్షలు, ఇతర ఫీజుల ద్వారా రూ.98 లక్షల మేర ఆదాయం వస్తుందని బడ్జెట్ అంచనాలు రూపొందించారు. కాగా బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన ఆదాయం, అంచనాలు, ఖర్చుల విషయంలో తమకున్న పలు రకాల సందేహాలను కౌన్సిలర్లు బత్తుల అనీల్, మించాల సాంబశివరావు, కీర్తి వెంకట్రావు



చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అధ్యక్షతన జరుగుతున్న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

తదితరులు కౌన్సిల్‌లో ప్రస్తావించారు. బడ్జెట్ అంచనాల్లో ఉన్న కొన్ని పొరపాట్లను సరిదిద్దాలని కోరారు.

పట్టణ పారిశుధ్యంపై కౌన్సిలర్ల అసంతృప్తి

బడ్జెట్ సమావేశం అనంతరం జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశంలో పట్టణంలో నెలకొన్న పలు సమస్యలపై కౌన్సిల్‌లో చర్చించారు. పట్టణంలో పారిశుధ్యం అధ్వానంగా ఉందంటూ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ తీరును ప్రశ్నించారు. తాను ఈ పారిశుధ్య పనులకు కొత్త అని, తనకు చేతయినంతవరకు చేస్తున్నానని శానిటరీ ఇన్‌స్పెక్టర్ చెప్పారు. కానీ పట్టణంలో ఆరుగురు మేస్త్రీలు, సరిపడా సిబ్బంది ఉన్నారని, 22 సచివాలయాల శానిటరీ సెక్రటరీలు ఉన్నప్పటికీ పట్టణ పారిశుధ్యం అధ్వానంగా ఉంటుందన్న కౌన్సిలర్లు పనుల పర్యవేక్షణకు డిప్యూటేషన్‌పై మరొకరిని తేవాలని కోరారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ తన పనితీరు మార్చుకోవాలని, లేదంటే తదనుగుణంగా చర్యలుంటాయని చైర్మన్ చెప్పారు. పట్టణ పారిశుధ్యంపై కౌన్సిలర్లు, అధికారులతో కమిటీ వేయాలని కౌన్సిలర్ మించాల సాంబశివరావు సూచించారు. అలానే పట్టణంలో కుక్కలు, పందులు, ఆవులు స్వైర విహారం చేస్తున్నాయని, వీటి నిరోధానికి తగిన చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు కోరారు. కౌన్సిల్ సమావేశం నుంచి బాయ్‌కాట్ చేసిన గుంటూరు ప్రభాకరరావు స్థానిక ఎన్‌ఆర్ అండ్ పిఎమ్ ఉన్నత పాఠశాల ఆవరణలో దాతల విగ్రహాలు పెట్టే విషయమై కౌన్సిలర్లు సిహెచ్ బాలకృష్ణ, గుంటూరు ప్రభాకరరావుల మధ్య కౌన్సిల్‌లో వాగ్వాదం చోటు చేసుకుంది. పాఠశాల ఎవరి పేరుతో ఉందో వారి విగ్రహాలు పెట్టాలని బాలకృష్ణ తమ తాత అయిన గుంటూరు శేషయ్య విగ్రహం కూడా పెట్టడానికి అనుమతి ఇవ్వాలని ఇరువురూ వాదనలకు దిగారు. మెజారిటీ కౌన్సిలర్లు బాలకృష్ణ ప్రతిపాదనకు మద్దతు ఇచ్చారు. దీంతో బాలకృష్ణ అంశాన్ని ఆమోదించిన చైర్మన్ ప్రభాకరరావు ప్రతిపాదిత అంశాన్ని వాయిదా వేశారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రభాకరరావు కౌన్సిల్ నుంచి వాకౌట్ చేశారు. కౌన్సిల్ సమావేశానికి ఆమంచి కష్ణమోహన్ వర్గానికి చెందిన 7వ వార్డు కౌన్సిలర్ యాతం జ్యోతి తప్ప మిగిలిన 10 మంది కౌన్సిలర్లు హాజరు కాలేదు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పి ఏసయ్య, టిపివో రామకృష్ణ, ఆర్‌వో శ్యామల దేవి, అకౌంటెంట్ జి రేఖ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామానుజన్ జయంతి

ప్రజాశక్తి-అద్దంకి

గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 136 జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరకొండ కెఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవ కార్యక్రమం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ వి మోహనరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితం పట్ల ఆసక్తి పెంచుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. గణిత శాస్త్ర విభాగ అధిపతి కొండమ్మ శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలు గురించి మాట్లాడారు. గణిత శాస్త్ర అధ్యాపకులు సిహెచ్ సురేష్ కుమార్, ఎన్‌వి రమణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాపట్ల రూరల్: శ్రీనివాస రామానుజం జయంతిని పురస్కరించుకొని బాపట్ల జెమ్స్ హై స్కూల్‌లో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజిఆర్‌ఎం కళాశాల ప్రధాన అధ్యాపకులు సిద్దం శివప్రసాద్ విచ్చేశారు. ఈ సందర్భంగా వివిధ తరగతుల విద్యార్థులు వారు నేర్చుకున్న గణిత మెలకువలను ఒక ప్రాజెక్ట్‌గా సందర్శనార్థం స్కూలు ప్రాంగణంలో ఉంచారు. విద్యార్థులు చేసిన ఆ ప్రాజెక్టును పలువురు ప్రశంసించారు. గత వారం రోజులుగా జరుగుతున్న గణిత వారోత్సవాలలో భాగంగా వివిధ పోటీలలో ఉత్తీర్ణులైన వారిని ముఖ్య అతిథి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఆదేళ్ళ విజయ్ కుమార్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

రేపల్లె: రేపల్లె పట్టణంలో రామకృష్ణ పబ్లిక్ స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రామకృష్ణ పబ్లిక్ స్కూల్ అధినేత కరస్పాండెంట్ కుర్ర అవర్ణ కార్యక్రమాన్ని



సింగరకొండ కెఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత దినోత్సవ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి మోహనరావు

ప్రారంభించారు. అలాగే రామానుజన్ చిత్రపటానికి పూలమాలలతో అలంకరించి జ్యోతి ప్రజ్వలనం చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కుర్ర అవర్ణ మాట్లాడుతూ ప్రతి ఏటా డిసెంబర్ 22న రామానుజన్ జయంతి పురస్కరించుకుని దేశమంతా గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. అటువంటి మేధావులను స్మరించుకోవడం, వారి మేధా సంపత్తిని పొందటం మన కర్తవ్యమని కరస్పాండెంట్ తెలిపారు. తదనంతరం స్కూల్ విద్యార్థులు తయారు చేసిన అనేక గణిత ప్రాజెక్టులను ప్రదర్శించారు. విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం గణిత ఎగ్జిబిషన్ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్: గణిత దినోత్సవాన్ని ఇంకొల్లు మండలం పూసపాడు ఎస్‌కెఏవిఎస్ హైస్కూలులో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చేసిన



బాపట్లలో రామానుజన్‌కు నివాళి

సేవలను గురించి గణిత ఉపాధ్యాయులు జి వీరారెడ్డి విద్యార్థులకు వివరించారు. ఇంకొల్లు ఆదర్శ హైస్కూలులో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. కరస్పాండెంట్ తోటకూర విజయభాస్కర్, సునీత విజేతలకు బహుమతులు అందజేశారు. గణిత దినోత్సవ ప్రాధాన్యతను విద్యార్థులకు విజయభాస్కర్ వివరించారు.

మద్దిపాడు: జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని లింగంగుంట జడ్పీ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం గణిత పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రవి చంద్ర శేఖర్, ఉపాధ్యాయులు జివిఎస్‌ఆర్ సాయి, సిబ్బంది పాల్గొన్నారు.







రేపల్లె రామకృష్ణ స్కూల్‌లో గణిత దినోత్సవ వేడుకలు, మద్దిపాడులో రామానుజన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు, ఇంకొల్లు మండలం పూసపాడులో మాట్లాడుతున్న వీరారెడ్డి

పొగాకు రైతుల సమస్యల పరిష్కారం కోసం

24న ఆర్‌ఎం కార్యాలయం వద్దకు రాయబారం

ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు

ప్రజాశక్తి-కొండపి

పొగాకు రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న ఒంగోలులోని పొగాకు బోర్డు ఆర్‌ఎం కార్యాలయం వద్దకు రాయబారం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు కోరారు. మండల పరిధిలోని రైతులందరూ ఈ కార్యక్రమానికి తరలివచ్చి తమ సమస్యలను విన్నవించుకోవాలని ఆయన కోరారు. ఎపి రైతు సంఘ , కౌలు రైతు సంఘం బృందం తుఫాన్ కారణంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో దెబ్బతిన్న పొగాకు పంటను గురువారం పరిశీలించారు. ముప్పవరం,పెరిదేపి, గోగినేనివారిపాలెం, మిట్టపాలెం తదితర గ్రామాలలో పీకి వేసిన పొగతోటలు పరిశీలించి రైతులతో మాట్లాడారు.అనంతరం కొండపి యుటిఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ తుఫాను కారణంగా పంట దెబ్బతినడంతో పొగాకు రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఇటీవల కాలంలో రైతులు ఇలాంటి పరిస్థితిని రైతులు ఎదుర్కొలేదని పేర్కొన్నారు. కొట్టుడుకు వచ్చిన పొగాకు వారం రోజులుగా కురిసిన వర్షాలకు కుళ్లిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న పొగాకు పంటకు వాతావరణ బీమాను వర్తింపజేసి రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. అదేవిధంగా వడ్డీలేని రుణాలు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు పొగాకు బోర్డు ద్వారా ఎకరాకు రూ.25వేల వంతున నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం జిల్లా అద్యక్షుడు ఎస్‌కె.మాబు మాట్లాడుతూ ఎక్కువ మంది కౌలు రైతులు పొగాకు పంటను నష్టపోయినట్లు తెలిపారు. పొగాకు పంట నష్టపోయిన కౌలు రైతులను గుర్తించి నష్టపరిహారం అందేలా విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పొగాకు రైతుల సమస్యలను సాధించుకోవటానికి ఈ నెల 24న ఒంగోలు ఆర్‌ఎం కార్యాలయానికి జరిగే రైతుల రాయబార కార్యక్రమంలో రైతులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఏజండ్ల శింగయ్య,ముప్పరాజు బ్రహ్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కెజి.మస్తాన్, జి.వందనం, బ్రహ్మయ్య, రైతులు నన్నూరి వెంకయ్య, కృష్ణయ్య,దాసు తదితరులు పాల్గొన్నారు.



రైతులు పీకేసీ పొగాకు ను పరిశీలిస్తున్న నాయకులు

నాగులుప్పలపాడు : పొగాకు రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న పొగాకు బోర్డు ఆర్‌ఎం కార్యాలయం వద్దకు రాయబారం నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జె.జయంతిబాబు, కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.శ్రీకాంత్ తెలిపారు. తుఫాన్ కారణంగా పొగాకు రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. గతేడాది పొగాకు ధరలు ఆశాజనకంగా ఉండడంతో ఈ ఏడాది రైతులు అత్యధికంగా పొగాకు పంటను సాగు చేసినట్లు తెలిపారు.పొగాకు కొట్టుకు వచ్చేసరికి అధిక వర్షాలతో పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపారు. రైతులు దెబ్బతిన్న పంట పీకివేసి మళ్లీ నాటుకోవాల్సి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొగాకు రైతులందరూ పాల్గొనాలని వారు కోరారు.

సిపిఎం సానుభూతిపరుడు శ్రీరాములు మృతి

సిపిఎం నేతల నివాళి

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు పంచాయతీ పరిధిలోని బుడబుక్కల కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, సిపిఎం సానుభూతిపరుడు పారా శ్రీరాములు (60) అనారోగ్యంతో బుధవారం రాత్రి మతి చెందారు. చెల్లెమ్మతోటలోని శ్రీరాములు స్వగృహం వద్ద సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి టంగుటూరి రాము, సిపిఎం మండల కన్వీనర్ వేశపోగు మోజెస్ తదితరులు శ్రీరాములు భౌతిక కాయనికి గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ టంగుటూరు ప్రాంత ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడే వ్యక్తి శ్రీరాములు అని తెలిపారు. అనంతరం శ్రీరాములు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా వైసిపి నాయకుడు బీనీడి ఉదయ్ కుమార్, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు కాట్రగడ్డ రమేష్ బాబు, నాయకులు టి. నారాయణరావు తదితరులు శ్రీరాములు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు



నూతన కమిటీ ఇదే

సిఐటియు నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-దర్శి

సిఐటియు దర్శి మండల నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కాలేబాష, ఉపాధ్యక్షురాలిగా జాలా సుశీల రత్నకుమారి, ప్రధాన కార్యదర్శిగా ఉప్పు నారాయణ, కార్యదర్శులుగా ఇస్మాయిల్, అచ్చమాంబ, గంగయ్య, ఆదిలక్ష్మి, కోశాధికారిగా ఈమని నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా షేక్ సైదా, కోటేశ్వరరావు, పుల్లయ్య, వెంకయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాండవ రంగారావు, సందు వెంకటేశ్వరరావు, కెవి. పిచ్చయ్య పాల్గొన్నారు.

ఓవర్‌హెడ్ ట్యాంకులతో పొంచి ఉన్న ప్రమాదం

- పట్టించుకోని అధికారులు
- భయాందోళనలో ప్రజలు

ప్రజాశక్తి-మార్కాపురం

మండల పరిధిలోని కోలభీమునిపాడు గ్రామంలో రక్షిత నీటి పథకానికి సంబంధించిన ఓవర్ హెడ్ ట్యాంకు నిరుపయోగంగా మారింది. ఈ ట్యాంకు శిథిలం కావడమే అందుకు కారణం. గ్రామస్తులకు రక్షిత నీటిని అందించేందుకు 1993 జూన్ 14న అప్పటి ఎమ్మెల్యే కెపి.కొండారెడ్డి రక్షిత నీటి పథకానికి శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా ఓవర్ హెడ్ ట్యాంకును నిర్మించారు. ట్యాంకు నుంచి పైప్‌లైన్ ద్వారా గ్రామంలోని వీధుల్లో ట్యాపులు అమర్చారు. కొందరు తమ నివాసాల్లోకి కుళాయి కనెక్షన్లు తీసుకున్నారు. ఈ పథకం నిర్మించి మూడు దశాబ్ధాలు కావస్తోంది. అయితే నీటిని నిల్వ చేసే ఓవర్ హెడ్ ట్యాంకు శిథిలావస్థకు చేరింది. ఈ ట్యాంకు నివాసాల మధ్యలో ఉంది. ఎప్పుడైనా కూలే ప్రమాదం ఉందని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు గతంలోనే గుర్తించారు. దీంతో ఆ ట్యాంకు ద్వారా నీటి సరఫరా నిలిపివేశారు. నీటి సరఫరాకు ప్రత్యామ్నాయం చూపారు. శిథిలమైన ఓవర్ హెడ్ ట్యాంకును తొలగించేందుకు చర్యలు తీసుకోలేదు. ఈ ఓవర్ హెడ్ ట్యాంకు సమీపంలో నివాసాలు, రచ్చబండ అరుగు ఉంది. దీంతో గ్రామస్తులు అరుగు మీద కూర్చుని గ్రామ సమస్యలు చర్చించుకుంటారు.ఈ నేపథ్యంలో శిథిలమైన ఓవర్ హెడ్ ట్యాంకును కూల్చకపోతే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఎలాంటి ప్రమాదం జరగక ముందే నిరుపయోగంగా మారిన ఓవర్ హెడ్ ట్యాంకును కూల్చివేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వెలిగండ్లలో....

వెలిగండ్ల : వెలిగండ్లలో సుమారు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకు ద్వారా ప్రమాదం పొంచిఉన్నట్లు సిఐటియు మండల కార్యదర్శి రాయల మాలకొండయ్య తెలిపారు. ప్రమాదభరితంగా తయారైన ఓవర్ హెడ్ ట్యాంకును బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ సుమారు 40 సంవత్సరాల క్రితం నిర్మించి ఓవర్ హెడ్ ట్యాంకు స్లాబ్ పెచ్చులూడి ఇనుప చువ్వలు బయట పడినట్లు తెలిపారు. అయినప్పటికీ ప్రతిరోజూ ఈ ట్యాంకును నింపి గ్రామంలో నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ట్యాంకు సమీపంలోనే పాఠశాల ఉన్నట్లు తెలిపారు. దీంతో విద్యార్థులు ప్రతి రోజూ ట్యాంకు సమీపంలోనే ఆటలు ఆడుకుంటున్నట్లు తెలిపారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిండ్రులు ఆవేదన చెందుతున్నట్లు ఆయన తెలిపారు. ఎలాంటి ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి ప్రమాద భరితంగా తయారైన ఓవర్‌హెడ్ ట్యాంకును తొలగించి దాన్ని స్థానంలో నూతన ట్యాంకును నిర్మించాలని ఆయన కోరారు.



మార్కాపురంలో శిథిలావస్థలో ఉన్న ట్యాంకు



వెలిగండ్లలో ప్రమాద భరితంగా ఉన్న టాంకు

1న దాచూరి రామిరెడ్డి మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

బిపి, షుగర్, ఫిట్స్, పక్షవాతం రోగుల కోసం దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించే రెగ్యులర్ మెడికల్ క్యాంపు వచ్చేఏడాది జనవరి ఒకటోతేదిన ఒంగోలు నగరంలోని డిఆర్ఆర్ఎం మున్సిపల్ హై స్కూల్‌లో నిర్వహించనున్నట్లు మెడికల్ క్యాంపు కన్వీనర్ మాదాల వెంకట్రావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 5గంటల నుంచి మధ్యాహ్నం వరకు క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు. బిపి, షుగర్, ఫిట్స్, పక్షవాతం రోగులను పరీక్షించి రూ.200లకే రెండు నెలలకు సరిఫడా మందులు ఇస్తామని పేర్కొన్నారు. క్యాంపుకు వచ్చే వారు ముందుగా టెస్టులు చేయించుకొని రిపోర్టులతో రావాలని కోరారు. రెగ్యులర్‌గా మెడికల్ క్యాంపులో పాల్గొనే పలువురు ప్రముఖ వైద్యులు పాల్గొని సేవలందిస్తారని తెలిపారు.

'సజ్జల'ను కలిసిన తాటిపర్తి

ప్రజాశక్తి -శింగరాయకొండ

ప్రభుత్వ సలహాదారుడు, వైసిపి నాయకులు సజ్జల రామకష్ణారెడ్డిని తాడేపల్లి లోని ఆయన కార్యాలయంలో వైసిపి సీనియర్ నాయకుడు, హెచ్‌ఎస్‌సి గ్రూప్ అధినేత తాటిపర్తి చంద్రశేఖర్ గురువారం కలిశారు. ఈ సందర్భంగా కొండపి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి గురించి చర్చించారు. ఈ కార్య్కరమంలో వైసిపి నాయకులు సవలం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-దర్శి

తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాలకోటయ్య, దర్శి డివిజన్ కార్యదర్శి సందు వెంకటేశ్వరరావు కోరారు. మండలంలోని శామంతపూడి, తూర్పుచౌటపాలెం గ్రామాలలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న మిరప పంటను గురువారం పరిశీలించారు. పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు ఎం హనుమంతరావు, రామిరెడ్డి, కృష్ణారెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

నూతన దంపతులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణానికి చెందిన మాజీ ఎమ్మెల్యే భూతలపల్లి రామసుబ్బారెడ్డి మనవడు విష్ణువర్ధన్, అన్నపూర్ణ వివాహ రిసెప్షన్ వేడుకలు తాడేపల్లి గూడెం సిఎస్ఆర్ ఫంక్షన్‌హాలులో గురువారం నిర్వహించారు. ఈ వేడుకల్లో కనిగిరి మాజీ ఎమ్యెల్యే, కావలి నియోజకవర్గ పరిశీలకులు కదిరి బాబూరావు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా టిటిడి చైర్మన్ వైవి. సుబ్బారెడ్డి తదితరులు ఈ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

పంటల నష్ట నివారణపై మాగుంట ప్రశ్న

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

దేశంలో పంటల దిగుబడి, కోతల తర్వాత వచ్చే నష్టాల అంచన నివారణ చర్యలపై ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర ఆహార పదార్థాల తయారీ పరిశ్రమల శాఖ సహాయక మంత్రి ప్రహ్లాద్ సింగ్ పాటెల్ సమాధానమిస్తూ దేశంలో పండే ప్రధాన వ్యవసాయ పంటలు, ధాన్యాలు, పప్పు దినుసులు, నూనె గింజలు, పండ్లు, కూరగాయలు, తోటల పంటలు, సుగంధద్రవ్యాలు, పాలు, సముద్ర చేపలు, భూమిపై చేపలు, మాంసం, కోళ్ళు, గుడ్లు, నష్టాల నివారణకు చర్యలు చేపట్టామన్నారు. పంట ఆదాయం పెంపుకు ప్రభుత్వం అనేక ప్రాథమిక సర్వేలు నిర్వహించి నిర్దిష్టమైన మౌలిక పద్ధతులను ప్రవేశపెట్టిందన్నారు.

క్రీడా దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - వెలిగండ్ల

వెలిగండ్ల మండలం మొగులూరు క్రికెట్ జట్టుకు ఎపి అగ్రహారం గ్రామానికి చెందిన దివంగత ఎలికా వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థంగా వారి కుమారులు ఎలికా రంజిత్, ఎలికా రమణయ్య గురువారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలను పలువురు అభినందించారు.

ఘనంగా గణిత దినోత్సవం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం సమీపంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా కృష్ణచైతన్య ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. తొలుత శ్రీరామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ రామానుజన్ తన జీవితంలో సుమారు 3600 థియరీలను కనుగొన్నట్లు చెబు తారన్నారు. ఈ థియరీలన్నీ నవల రూపంలో ఉన్నాయన్నారు. అనంతరం గణిత బోధకులు రామ్మోహన్, డాక్టర్ రమణారెడ్డి,శ్రీనివాసరావు, లక్ష్మీరెడ్డి, కె.శ్రావణిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెన్నా కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రంగనాయకులు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ అనిల్‌కుమార్, ఎఒ బి.ప్రభాకర్, కళాశాల వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ జెవి.అనిల్ కుమార్, పి. రామ్మోహన్, బి.రాజు, కె.రాముడు, కె.కిషోర్‌బాబు, పి.ప్రసన్నమురళి, జి.వెంకటేశ్వర్లు, పి.మనోహర్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు ఎ.అమతవలి, జె.మహలక్ష్మి, మల్లారెడ్డి, మనోహర్ పాల్గొన్నారు.



కిట్స్ కాలేజీలో రామానుజన్ జయంతి వేడుకలు

వాసవీ విద్యానికేతన్‌లో....

స్థానిక వాసవీ విద్యా నికేతన్‌లో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ కె.రంగయ్య రామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు తాము తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎఒ రంజిత్‌కుమార్, గణిత ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, బాబురావు, నరసింహ ప్రసాద్, జ్యోతి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. **దర్శి :** గణిత శాస్త్రవేత్త రామానుజన్ పుట్టిన రోజు సందర్భంగా మండల పరిధిలోని తూర్పువెంకటాపురం జిల్లాపరిషత్ హైస్కూల్‌లో గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జోసప్, ఉపాధ్యాయులు సుజాత, ప్రసాదరెడ్డి పాల్గొన్నారు. **శింగరాయకొండ :** స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో విశ్రాంత పధానోపాధ్యాయుడు కోటపాటి నారాయణ ఆధ్వర్యంలో గణిత దినోత్సవం నిర్వహించారు. మూలగుంటపాడు శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో గణిత దినోత్సవం నిర్వహించారు. శ్రీ వివేకానంద హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మాల్యాద్రి ఆధ్వర్యంలో గణిత దినోత్సవం నిర్వహించారు. శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ , గీతం గ్రూప్ ఆఫ్ పాఠశాల, లోటస్ పాఠశాలలో గణిత దినోత్సవం నిర్వహించారు. **కొనకనమిట్ల :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎస్. రామాంజనేయులు అధ్యక్షతన గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి గురువారం నిర్వహించారు. తొలుత రామానుజన్ చిత్రపటానికి ప్రధానోపా ధ్యాయుడు రామాంజనేయులు, జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి గురుస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గణిత ఉపాధ్యాయులు మల్లేశ్వరి, పద్మజ ఆధ్వర్యంలో విద్యార్థులకయ గణితంలో క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాసరి గురుస్వామి, ఎంవి.శ్రీనివాసరావు, ఆంజనేయచౌదరి, యుద్ధం శ్రీనివాసులు, మల్లేశ్వరి, పద్మజ, మనోరమ, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఎస్ఐ శ్రీహరికి సన్మానం

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి ఎస్ఐగా వై.శ్రీహరి ప్రజలకు మెరుగైన సేవలు అందించి విజయవంతంగా విధులు నిర్వహించారని సిఐ సుధాకర్ రావు తెలిపారు. స్థానిక శ్రీ మంజునాథ కల్యాణ మండపంలో బదిలీపై ఒంగోలు వన్‌టౌన్‌కు వెళ్లిన వైశ్రీహరి వీడ్కోలు సభ గురువారం నిర్వహించారు. ఈ సభకు ఎస్ఐ కె.మల్లికార్జున అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐ సుధాకర్‌రావు మాట్లాడుతూ పొదిలి ఎస్ఐగా ఏడాదిన్నర పాటు పనిచేసిన శ్రీహరి కిందిస్థాయి సిబ్బందితో ఇబ్బంది లేకుండా పనిచేయించుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఉన్నతాధికారులతో కూడా మాట పడకుండా మంచి సేవలు అందించారన్నారు. సన్మాన గ్రహీత ఎస్ఐ శ్రీహరి మాట్లాతూ పొదిలిలో ఏడాదిన్నదిర పాటు సేవలు అందించడం తనకు అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అనంతరం సిఐ సుధాకర్‌రావు ఆధ్వర్యంలో శ్రీహరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పొదిలి, కెకెమిట్ల, టివిపల్లి ఎస్ఐలు మల్లికార్జున, ఫణిభూషణ్, ముక్కంటి, స్పందన ఎస్ఐ గౌస్‌బాషా, ఎఎస్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐను సన్మానిస్తున్న సిఐ సుధాకరరావు

ప్రజలకు గ్యారంటీ పాలసీలు అమ్మాలి

ప్రజాశక్తి-పొదిలి

ఎల్ఐసి ఏజెంట్లు ప్రజలకు గ్యారెంటీ అడిషన్ పాలసీలు అమ్మాలని నెల్లూరు మార్కెటింగ్ మేనేజర్ పి. శ్రీనివాస్ తెలిపారు. స్థానిక ఎల్ఐసి శాటిలైట్‌బ్రాంచి కార్యాలయంలో ఎల్ఐసి ఏజెంట్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఎల్ఐసి ప్రవేశపెట్టిన నూతన పాలసీలలో గ్యారంటీ అడిషన్‌లు ఉన్న పాలసీలను వివరించి ప్రజలకు అమ్మాలన్నారు. హెల్త్ పాలసీలు, యూనిట్ లింక్డ్ పాలసీలపై అవగాహన కల్పించాలన్నారు. డివిజన్ ప్రొడెక్టు మేనేజర్ వంశీ మోహన్ మట్లాడుతూ వివిధ పాలసీల వివరాలు వాటి ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో శాటిలైట్ బ్రాంచి మేనేజర్ వెంకటస్వామి, మార్కాపురం ఎల్ఐసి సీనియర్ బ్రాంచి మేనేజర్ మహేశ్వర్, ఎబిఎం భాస్కర్ రావు, అభివృద్ధి అధికారులు సుబ్రమణ్యం, చిరంజీవి, రవి, వీరయ్య, ఏజెంట్లు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్‌లో హోం గార్డుగా పనిచేస్తున్న చెన్నుపల్లి కాశయ్య సొంత నగదుతో పాటు దాతల సహకారంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుత చలికాలంలో రహదారుల వెంబడి నివశిస్తున్న పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మార్కాపురం పట్టణానికి చెందిన పాండురంగారావు కుమార్తె సాయి రోహిణికి ఉద్యోగం వచ్చిన సందర్భంగా వారి ఆర్థిక సాయంతో పేదలకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీమార్కొండేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మెంబర్ ఎల్పూరి శేషగిరిరావు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దాతలు



సెమీ క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్‌లో టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **దర్శి :** దర్శిలోని ఎల్ఇఎఫ్ చర్చిలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు సోము దుర్గారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ రామకృష్ణ చేతుల మీదుగా పేదలకు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు విజయ్ కుమార్, దేవసహాయం, దానియేలు, రవికుమార్, దళిత నాయకులు ప్రేమ్‌కుమార్, బ్రహ్మయ్య పాల్గొన్నారు. **పెద్ద దోర్నాల :** మండల క్రిస్టియన్ పాస్టర్స్ అండ్ ఇవాంజలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. క్యాండిల్ సర్వీస్ తో ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రావిక్రింది సుబ్బరత్నం, షేక్ మాబు, బట్టు సుధాకర్ రెడ్డి, జడి లక్ష్మయ్య, దొడ్డా. శేషాద్రి, షేక్ ఇస్మాయిల్, షేక్ మౌలాలి, పఠాన్ ల్యాబ్ ఖాన్, చాట్ల ఏసులు, కటకల దానం, ఎలకపాటి. చెంచయ్య, క్రైస్తవులు పాల్గొన్నారు. **కొనకనమిట్ల :** మండల పరిధిలోని అంబాపురం ఎపి పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బి.జోసెఫ్ కమలాకర్ రావు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి మంచికల చిన్నకోటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు హేమలత, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్, విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్రాంతి గది ఏర్పాటు

ప్రజాశక్తి - గిద్దలూరు

రాచర్ల మండలం ఆరవీటికోట గ్రామ సమీపంలోని నల్లమల అడవుల్లో వెలిసియున్న లింగమయ్య స్వామిని దర్శించుకునే భక్తుల సౌకర్యార్థం విశ్రాంతి గది ఏర్పాటు చేసినట్లు ఆకవీడు గ్రామానికి చెందిన పిక్కిలి పుల్లయ్య తెలిపారు. భక్తుల సౌకర్యార్థం స్పందన సేవాసంస్థ కార్యదర్శి పిక్కిలి పుల్లయ్య, ఆయన సోదరులు తమ స్వంత నిధులు వెచ్చించి విశ్రాంతి గది నిర్మాణం చేపట్టినట్లు వారు తెలిపారు. విశ్రాంత గది నిర్మాణానికి గారేటి వెంకటరెడ్డి భూమి విరాళం ఇచ్చినట్లు వారు తెలిపారు.

పంటలు పరిశీలన

పెద్దారవీడు : పెద్దారవీడు రైతు భరోసా కేంద్రం పరిధిలోని వ్యవసాయ, ఉద్యానవన పంటలను అధికారులు గురువారం పరిశీలించారు. మిరప, బొబ్బర్లు, మినుము పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులకు పంట నష్టం జరిగితే వివరాలను రైతు భరోసా కేంద్రంలో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఆదిరెడ్డి, పెద్దారవీడుఎఒ, గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఆదిలక్ష్మి, రైతులు పాల్గొన్నారు. **బేస్తవారిపేట :** రబీ సీజన్‌లో పంటలు సాగుచేసిన రైతులందరూ తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని ఎఒ జక్కం మెర్సీ తెలిపారు. మండల పరిధిలోని పిట్టికాయగుళ్ల, జేసీ అగ్రహారం గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను గురువారం తనిఖీ చేశారు. అనంతరం రైతులు సాగు చేసిన పప్పు శనగ పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ ఆది గణేష్, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

శ్మశాన వాటికలోని నీరు తరలింపు

ప్రజాశక్తి -శింగరాయకొండ

మండల పరిధిలోని పాకల గ్రామంలో 8 ఎకరాల్లో శ్మశాన వాటిక ఉంది. వర్షం పడినప్పుడల్లా శ్మశాన వాటికలోకి నీరు చేరుతోంది. దీంతో గ్రామంలో ఎవరైనా చనిపోతే అక్కడ అంత్యక్రియలు నిర్వహించడం కష్టంగా ఉంది. ఈ విషయం గురించి పాకలకు చెందిన వైసిపి విద్యార్థి విభాగంగా నాయకుడు దామతోటి శ్రీనివాసులు వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో స్పందించిన అశోక్ బాబు మోటార్ల సాయంతో శ్మశాన వాటికలోని నీటిని సమీపంలోకి బకింగ్‌హామ్ కెనాల్ తరలించి, మట్టితోలి శ్మశాన వాటిక మెరక చేయాలని పంచాయతీ కార్యదర్శి సుభానికి, పాకల సర్పంచి బల్లెల ప్రభాకర్ రెడ్డికి సూచించారు. దీంతో శ్మశాన వాటికలోని నీటిని బయటకు పంపేందుకు సర్పంచి, కార్యదర్శి గురువారం చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుభాని ,సర్పంచి బల్లెల ప్రభాకర్ రెడ్డి , ఎంపిటిసి గొల్లమూడి అశోక్ రెడ్డి, నాయుడు వెంకటేశ్వర్లు ,పిచ్చిరెడ్డి ,తిరుపతి సింహాద్రి, పందిటి మహేష్ ,కుర్ర కళ్యాణ్ ,పంచాయతీ బిల్ కలెక్టర్ ఉమా, ఫీల్డ్ అసిస్టెంట్ ధనుంజయ,దామతోటి శ్రీనివాసులు పాల్గొన్నారు

రైతు భరోసా కేంద్రాల్లో తనిఖీ

దొనకొండ : మండల పరిధిలోని పోలేపల్లి, రామాపురం రైతు భరోసా కేంద్రాలను ఎఒ లక్ష్మీనారాయణ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఆర్‌బికె భవనాలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కె.ఆంజనేయులు, కృష్ణారెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పిసిబి తయారీపై అవగాహన

టంగుటూరు : స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో పిసిబి రూపకల్పన, తయారీ పై గత నాలుగు రోజులుగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వర్క్ షాప్‌కు ఎలక్ట్రానిక్ విభాగం ద్వితీయ సంవత్సరం విద్యార్థులు గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మైక్రోలింక్ సంస్థ ప్రతినిధులు గోవిందరావు, ఎం. సాంబశివరావు, కిషోర్, గోవిందరావు పిసిబి రూపకల్పన, ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపల్ మూర్తి, ఇసిఇ విభాగాధిపతి రాజశేఖర్, కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

బాపట్ల జిల్లాలో పలుచోట్ల సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల రెవెన్యూ కార్యాలయాల్లోనూ సిబ్బంది ఈ వేడుకలు నిర్వహించారు. కేకులు కోసి పంచిపెట్టారు. యేసు బోధనలైన శాంతి, సహనం, క్షమాగుణం కలిగి ఉండాలని పేర్కొన్నారు.

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

'నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు' అనే యేసుక్రీస్తు సూక్తిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సంతోషంగా మెలగాలని బాపట్ల శాసనసభ్యులు మాజీ ఉపసభాపతి కోన రఘుపతి అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్‌లో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. శాసనసభ్యులు కోన రఘుపతి క్రిస్మస్ కేకును కోసి అధికారులకు తినిపించారు. క్రిస్మస్ పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషదాయకమని రఘుపతి అన్నారు. బాపట్ల జిల్లా ఏర్పడిన తదుపరి క్రిస్మస్ పండుగను తొలిసారిగా ప్రభుత్వమే కలెక్టరేట్‌లో జరపడం అభినందనీయమని అన్నారు. పొరుగు వారిని ప్రేమించడం ప్రతి ఒక్కరిలో అలవడాలన్నారు. ఎదుటివారిని క్షమించే గుణం దైవ స్వభావమని చెప్పారు. ఆచారాలు, కులకట్టు బాట్లలో ఇరుక్కుని ఉండరాదని, మనిషిని మనిషిగా గౌరవించే తత్వం ప్రతి ఒక్కరిలో రావాలని అన్నారు. ఆరోగ్యం, సంతోషం, సంతృప్తితో మెలగాలని ఆయన సూచించారు. ఏసుక్రీస్తు పుట్టుకతోనే కాలాన్ని క్రీస్తుపూర్వం, క్రీస్తు శకంగా విభజించారని జిల్లా రెవెన్యూ అధికారి కె లక్ష్మీ శివ జ్యోతి తెలిపారు. క్రీస్తు పుట్టుకతో ప్రజలలో సంతోషం వచ్చిందన్నారు. ప్రపంచమంతా జరుపుకునే క్రిస్మస్ పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. నూతనంగా ఏర్పడిన జిల్లాలో తొలిసారిగా నిర్వహించడం సంతోషదాయకమన్నారు. యేసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సంక్షేమశాఖ అధికారి పి రూన్సీరాణి తెలిపారు. అందరూ సోదరభావంతో మెలగాలని అన్నారు. కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఒ జి రవీందర్, బాపట్ల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లాబాన్ రాజు, కర్లపాలెం పాస్టర్ల అసోసియేషన్ నాయకులు రమేష్, డాక్టర్ ఏ డానియల్ సాల్మన్, పాస్టర్లు పాల్గొన్నారు.

కారంచేడు: కారంచేడు మండలంలోని దగ్గుబాడు గ్రామపంచాయతీ అంబేద్కర్ నగర్ ఎంపీపీ పాఠశాల ఆవరణలో స్థానిక సర్పంచ్ కారంచేడు మండల సర్పంచుల సంఘం కన్వీనర్ గేరా రవీంద్రనాథ్ ఠాగూర్ ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ప్రకాశం జిల్లా పంచాయితీ రాజ్ అధ్యక్షులు, పర్చూరు మాజీ ఎంపీపీ కొల్లా వెంకట్రావు, ఇంకొల్లు మాజీ జెడ్పిటిసి సభ్యులు భవనం శ్రీనివాస్‌రెడ్డి, కారంచేడు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, చిన్నగంజాం ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి, చిన్నగంజాం మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజుబంగారు పాలెం సర్పంచి ఆసోది బ్రహ్మారెడ్డి తదితరులు హాజర య్యారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్స్, మెడికల్ సిబ్బంది, ఆశా సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

కర్లపాలెం: కర్లపాలెం తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తహశీల్దారు కేశవ నారాయణ మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ వేడుకలు తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించుకోవడం ఆనందదాయకమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం వీఆర్వోలు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఒ సాంబశివరావు, ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్వోల జిల్లా సెక్రెటరీ చంద్రశేఖర్, మండల వీఆర్వోల అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, పాస్టర్ షద్రక్, వీఆర్వోలు తహశీల్దారు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


బాపట్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

చీరాల: ఆపదలో ఉన్న వారి అవసరాలను గుర్తించి వారికి చేయూతనందించడమే క్రిస్మస్ పండగ అని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ జీనా అన్నారు. స్థానిక మరియమ్మ పేటలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని గురువారం 60 మంది నిరుపేదలకు రూ.4 లక్షల విలువైన కుట్టు మిషన్లు, చెక్క రిక్షాలు, తోపుడు బండ్లు, నిత్యావసర సరుకులు వంటివి స్కూలు యాజమాన్యం అందజేసింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ జీనా జేవియర్ మాట్లాడుతూ ప్రతి ఏటా క్రమం తప్పకుండా క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముందుగా ఆర్‌సిఎం చర్చి ఫాదర్ ఏసురత్నం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం స్కూల్ విద్యార్థులు నృత్యాలను, క్రీస్తు జననంపై నాటికను ప్రదర్శించారు. గౌరవ అతిథిగా ఐకాన్ హాస్పిటల్ ఎండి డాక్టర్ ఎస్ కొండలరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఎలా ప్రసా, స్కూలు అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

లూథరన్ కళాశాలలో..

సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో గురువారం కళాశాల ఎఫ్‌ఎసి ప్రిన్సిపల్ గారపాటి పుష్పరాజు ఆధ్వర్యంలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుష్పరాజు అధ్యక్షత వహించగా పాస్టర్లు రెవరెండ్ కెరీ, దేవదాసు వాక్య పరిచర్య అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీరాల రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఐ బాబురావు, ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ సుభాషిణి, ఫీషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లా భూ శంకర్ పాల్గొన్నారు. కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగర్ క్రిస్మస్ గ్రీటింగ్స్ తెలిపారు. అనంతరం క్యాండిల్ సర్వీస్ నిర్వహించి కేక్ కట్ చేశారు.


రేపల్లెలో సెమీ క్రిస్మస్ సందర్భంగా కేక్ తినిపిస్తున్న దృశ్యం

అనంతరం ప్రేమ విందును ఏర్పాటు చేశారు. చివరిగా అతిథులు కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఒకరి కొకరు ప్రేమపూర్వకంగా క్రిస్మస్ పర్వదిన శు భాకాంక్షలు తెలుపుకున్నారు.

రేపల్లె: స్థానిక మండల విద్యా వనరుల కేంద్ర భవనంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఎంఈఓ నవీన్ కుమార్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక రక్షకుడైన యేసు మానవాళి పాపాలు తొలగించేందుకు కన్యక గర్భమున జన్మించాడని అన్నారు. సమస్త ప్రాణులపై అంతులేని ప్రేమను చూపి కరుణామయుడు అయ్యాడని పేర్కొన్నారు. ఆయన మార్గంలో క్రిస్టియన్లు నడవడంతో పాటు, తోటి ప్రజలకు కరుణ పంచాలని అన్నారు. ప్రతిఒక్కరూ క్షమాగుణంతో సర్వప్రాణులను ప్రేమిస్తే యావత్ ప్రపంచం సుఖశాంతులతో ఉంటుందని అన్నారు. ప్రతిఒక్కరూ క్రీస్తు చూపిన ప్రేమ, దయ, కరుణ కలిగి జీవించాలని తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సూర్యకుమార్, విద్యా వనరుల ఉద్యోగులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి నలమలపు అంజమ్మ, ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఎస్ జయలక్ష్మి క్రిస్మస్ కేకును కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నలమలపు కృష్ణారెడ్డి, ఎఎస్ఓ శేషయ్య, విఆర్‌ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

సేవాభావాన్ని కలిగి ఉండాలి: డాక్టర్ దేవరాజు


సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న డాక్టర్ తాడివలస దేవరాజు

చీరాల: సమాజంలో తోటి వారికి సాయం అందిస్తూ సేవా భావాన్ని కలిగి ఉండాలని కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. గురువారం శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఆవరణలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకున్న సందర్భంగా సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన తోటి వారితో స్నేహపూర్వకంగా ఉంటూ, పేదలకు చేతనైన సహాయ సహకారాలు అందించాలని, కరుణామయుడు ఏసుప్రభు చూపిన మార్గంలో నడుస్తూ, ప్రేమను అందరికీ పంచాలని అన్నారు. క్యాండిల్ సర్వీస్, క్రిస్మస్ కేక్ కట్ చేసి, హాస్పిటల్ సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ విక్టర్ మోజెస్, జనరల్ మరియు ఫీవర్ స్పెషలిస్ట్ డాక్టర్ తులసీరామ్, ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ ముఖేష్ రెడ్డి, డాక్టర్ తాడివలస కుమార్, జీ వెంకట నారాయణ, డాక్టర్ నరేష్, తాడివలస సురేష్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.





చీరాలలో పేద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న సిస్టర్ జీనా, నాగులుప్పలపాడులో కేక్ కట్ చేస్తున్న తహశీల్దారు జయలక్ష్మి, కర్లపాలెంలో కేక్ కట్ చేస్తున్న తహశీల్దారు కేశవ నారాయణ


బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్దకు చేరిన డాక్టర్ల బృందం

తిరుమలకు డాక్టర్ల బృందం సైకిల్ యాత్ర

ప్రజాశక్తి-పంగులూరు

గుంటూరు ప్రముఖ వైద్యశాల, శ్రావణి హాస్పిటల్ అధినేత డాక్టర్ పోసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పదిమంది డాక్టర్ల బృందం గుంటూరు నుంచి తిరుమలకు సైకిల్ యాత్రను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సైకిల్ యాత్రకు బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద డాక్టర్ వెంకట్రావు ఆధ్వర్యంలో పోసాని శ్రీనివాసరావు బృందానికి ఘన స్వాగతం పలికారు. వెంకటేశ్వర స్వామి కోసం జరుపుతున్న సైకిల్ యాత్ర దిగ్విజయంగా జరగాలని, వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు అందరికీ కలగాలని డాక్టర్ చందలూరి వెంకట్రావు అభిలషించారు. డాక్టర్ పోసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ గుంటూరు నుంచి తిరుమలకు రెండోసారి సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామని, రాష్ట్రంలోని ప్రజలంతా సంక్షేమంగా ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి సైకిల్ యాత్రతో వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంగులూరుకు చెందిన డాక్టర్ చందలూరి వెంకట్రావు, చందలూరు సునీల్‌శర్మ, కోటపాటి శ్రీనివాసరావు, రాయిని విశ్వేశ్వరరావు, కోటపాటి నరేష్, మురికిపూడి గోపి, కోట జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

23న చైతన్య స్రవంతి కార్యక్రమాలు

ప్రజాశక్తి-రేపల్లె

తానా చైతన్య స్రవంతి కార్యక్రమాలలో భాగంగా పలువురు దాతల సహకారంతో మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీ శుక్రవారం పట్టణంలోని నిర్వహిస్తున్నా పలుసేవా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంసిఎ మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ వేజళ్ల ప్రకాశరావు కోరారు. స్థానిక ఎంసిఎ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 23న గన్నే మల్లికార్జునరావు, సామ్రాజ్యంల జ్ఞాపకార్థం పట్టణంలోని గుత్తికొండ లక్ష్మీనారాయణ కళ్యాణ మండపంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో పలువురు స్పెషలిస్ట్ వైద్యులచే అన్ని రకాల వ్యాధులకు చికిత్సలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా వీరవల్లి కోటయ్య ఫంక్షన్‌హాలులో కళాశాలల విద్యార్థినులకు శంకర్ కంటి ఆసుపత్రి వైద్య బృందంచే ఉచిత కంటి వైద్యశిబిరం, పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు దంత వైద్య శిబిరాలు, 2వ వార్డులోని గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిష్ణాతులచే కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు, డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు కాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు, పలు పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, డిబేటింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తానా ప్రెసిడెంట్ లావు అంజయ్య చౌదరి, తానా ఫౌండేషన్ చైర్మన్ యార్లగడ్డ వెంకట రమణ, గన్నె వెంకట రమణ, పోతూరు వెంకట చలపతి నాయుడు, ఎంసిఎ ఫౌండర్ గుత్తికొండ వరప్రసాద్, తానా మాజీ అధ్యక్షుడు నాదెళ్ల గంగాధర్‌లతో పాటు వివిధ క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న ఆర్చరి క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖ, షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గరికపాటి గోపిరాజు, మహిళా క్రికెటర్ సబ్బినేని మేఘనలను ఘనంగా సత్కరిస్తున్నట్లు తెలిపారు. ఎంపిక చేయబడిన పలువురు పేదవిద్యార్థులకు సైకిళ్ళు, శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టుమిషన్లు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరం, కంటి వైద్య శిబిరాలకు హాజరయ్యేవారు ఆధార్ కార్డులు తమతో తీసుకురావాలని చెప్పారు. పూర్తి వివరాలకు, ముందుగా పేర్లు నమోదు చేసుకునేందుకు 99631 66034, 94926 02941 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. సమావేశంలో ఎంసిఎ సభ్యులు రత్నాకరబాబు, డాక్టర్ వాసుదేవరావు, లక్ష్మీనారాయణ, సుబ్బారావు, రమేష్, ప్రసాద్, ప్రబల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు జడ్‌పి ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్: స్థానిక జడ్పీ హైస్కూల్లో గురువారం మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలను నిర్వహించారు. ఈ ప్రదర్శనలకు మండలం లోని మొత్తం పది పాఠశాలల నుంచి 50 ఎగ్జిబిషన్స్‌ను ప్రదర్శించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ప్రథమ స్థానం సాధించిన ప్రదర్శనలు జనవరి లో జరిగే జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటాయి. జిల్లా స్థాయికి జడ్పీ హైస్కూల్ పేర్నమిట్ట విద్యార్థులు ఓ మనోజ్ఞ, వై మాన్య, ప్రభుత్వ హైస్కూల్ మైనంపాడు విద్యార్థి య అనిత, జడ్పీ హైస్కూల్ మంగమూరు విద్యార్థులు కె గుణవర్ధం బి పల్లవి ప్రదర్శించిన విజ్ఞాన ప్రదర్శనలు జిల్లా స్థాయి ప్రదర్శనలకు ఎంపికయ్యాయి. కార్యక్రమానికి ఎంఈఓ సనత్‌కుమార్ అధ్యక్షత వహించారు. జడ్పిటిసి దుంపా రమణమ్మ, ఎంపీపీ బి విజయ, మండలంలోని వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిహెచ్.వినోద్

విద్యారంగంపై బైజూస్ పెత్తనం సరికాదు

ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి వినోద్

మార్కాపురం రూరల్ : విద్యారంగంపై బైజూస్ పెత్తనం సరికాదని ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి సిహెచ్. వినోద్ పేర్కొన్నారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ మార్కాపురం పట్టణ కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేస్తున్న ట్యాబ్‌ల్లో బైజూస్ కంటెంట్ పెట్టి ఇస్తున్నారని తెలిపారు. బైజూస్ నాణ్యతకు ఎలాంటి సాధికారత లేదని నిపుణులు నిర్ధారించకపోయినా ప్రభుత్వం విద్యార్థులపై రద్దటం ఎంత వరకూ సమాజంసం అని ఆయన పేర్కొన్నారు. ఎవరితో సంప్రదించకుండా ప్రభుత్వంలో ఉండేవారే దాన్ని నిర్ణయిస్తే అది వ్యాపార సంబంధమైన లావాదేవీ తప్ప విద్యాపరమైన సంబంధం కాదన్నారు. వందల కోట్ల రూపాయల అమ్మఒడి నిధులను బైజూస్‌కు కట్టబెట్టడం సరికాదన్నారు. తక్షణమే ఈ బైజూస్ విధానాన్ని రద్దు చేసి దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మార్కాపురం పట్టణ నాయకులు లోకేష్, బ్రహ్మాచారి, కార్తీక్, శ్రీను, షఫీ పాల్గొన్నారు.

ఇల్లు లేకుండా వడ్డీ కట్టమంటే ఎట్టా..!

- ఎమ్మెల్యే బాలినేని ఎదుట గొల్లుమన్న టిడ్కో ఇంటి బాధితురాలు



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలినేని

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

'డబుల్ బెడ్ రూం ఇల్లు ఇస్తామంటే లక్ష రూపాయలు కట్టా. ఏడాది కిందట నాకు కేటాయించిన ఇంటికి బ్యాంకు లోను అంటూ రూ.1.80 లక్షలు మంజూరు చేశారు. లోనుఇచ్చిన పదినిమిషాలకే అకౌంట్ నుంచి డబ్బులు కట్ చేశారు. లోను ఇచ్చిన బ్యాంకు వాళ్లు ప్రతినెలా వారిచ్చిన ఇంటి అప్పుకు వడ్డీకట్టమంటున్నారు. నెలకు రూ.1200 చొప్పున సుమారు 9నెలలుగా కడుతున్నాను. గత రెండు నెలలుగా డబ్బులు లేక వడ్డీ కూడా కట్టడం లేదు. ఇల్లు లేకుండా వడ్డీ కట్టమంటున్నారు. లేని ఇంటికి బ్యాంకువాళ్లకు వడ్డీ కట్టమంటే ఎట్లాగో చెప్పండి 'అని నగరంలోని 28వ డివిజన్‌ల నివాసం ఉంటున్న ఎల్. కుసుమకుమారి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి గురువారం 28వ డివిజన్‌లో పర్యటించారు. ఈసందర్భంగా కుసుమ కుమారి, ఆమె కుమారుడు ప్రసన్న టిడ్కో ఇంటి సమస్య గురించి బాలినేని శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో స్పందించిన బాలినేని శ్రీనివాసరెడ్డి వచ్చే ఏడాది మార్చిలో టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు అందిస్తామని తెలిపారు. అప్పటి వరకు కొంత ఇబ్బంది ఉన్నా తప్పదని స్పష్టం చేశారు.

అవ్వా..తాత బాగున్నారా...!

అవ్వా..తాతా..ఎలా గున్నారు. ఫించను ప్రతినెలా వస్తుందా...! ప్రభుత్వ పథకాలు అన్నీ సక్రమంగా అందుతున్నాయా...! వాలంటీర్లు మీ ఇళ్లకు వస్తున్నారా...!అంటూ ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలను పలుకరిస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ఏఏ ఇళ్లకు ప్రభుత్వ లబ్ధి ఏమేరకు చేకూరిందో వివరిస్తూ, వారి సమస్యలు ఇంకా ఏమైనా ఉన్నాయా...? అని అడుగుతూ ప్రజలతో మమేకం అవుతున్నారు. 28వ డివిజన్ గొడుగుపాలెం పరిసర ప్రాంతాల్లో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ నీలంరాజు సరోజ, నీలంరాజు రాఘువ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆడివిజన్‌లో విస్తృతంగా పర్యటించారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, బిసిసెల్ జిల్లా అధ్యక్షుడు కటారి శంకర్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గంటా రాము, ఒంగోలు నగర డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇంజినీర్ మల్యాద్రి, ఎసిపి వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు ఈదర చిన్నారి, తాడి కృష్ణలత, అంబటి ప్రసాదరావు, వేమూరి భవాని తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గాలి వెంకట రామిరెడ్డి

26న తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ఎపి రైతు సంఘం మండల కమిటీ సమావేశం అధ్యక్షుడు చింతలపూడి పెద్దిరాజు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రైతులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 26న తహశీల్దారు కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, జిల్లా సభ్యులు రేపాని తిరుపతయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలనాగయ్య, నాయకులు రామిరెడ్డి, ఎస్.సురేష్, టి.సురేష్, డి.ఖాసిం, నాగయ్య పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కొనకనమిట్ల

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించటమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఎస్సీ కాలనీలు, పీరు సాహెబ్ బజారులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. తిరిగారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. సాగర్ నీరు సక్రమంగా సరఫరా కావడం లేదని, అంతర్గత రహదారులు అధ్వానంగా ఉన్నాయని కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపిపి మోరబోయిన మురళీకృష్ణ, జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, తహశీల్దారు ప్రసాద్‌రావు, సర్పంచి లక్ష్మి తిరుపతమ్మ, వైసిపి మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, నాయకులు కామసాని వెంకటేశ్వర రెడ్డి, వెలుగొండ ఆలయ చైర్మన్ తిరుపతిరెడ్డి, కొండారెడ్డి, యక్కండి తిరుపతిరెడ్డి, కడెం ఆంజనేయులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

వైసిపిలో చేరిక

మండల పరిధిలోని మర్రిపాలెంలోని బిసి కాలనీకి చెందిన 15 కుటుంబాల వారు ఎమ్మెల్యే కె.పినాగార్జునరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

క్రీడలతో మానసిక ఉల్లాసం : కందుల

కొనకనమిట్ల : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని నాయుడుపేటలో దివంగత మాజీ జడ్‌పిటిసి పెరిక జయదేవ్‌కుమార్, పరిటాల నారాయణరావు జ్ఞాపకార్థం, క్రిస్మస్ పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పెరికె సుఖదేవ్, నాయకులు తాతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, పరిటాల సుబ్బయ్య, తిరుపతయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో అనర్హులను తొలగించండి

జేసీ అభిషిక్త్ కిషోర్‌ సిఐటియు నేతల వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు జాబితా నుంచి అనర్హులను తొలగించాలని కోరుతూ సంయుక్త కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్ కు సిఐటియు నేతలు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నేతలు మాట్లాడుతూ ప్రకాశం,నెల్లూరు, చిత్తూరు ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ నియోజక వర్గ ఓటర్ల జాబితాలో అనర్హులు ఉన్నారన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం టీచర్ల ఓటర్ల నమోదులో అర్హత తేదీకి సర్వీసు ఉండాలన్నారు. ఇపిఎఫ్, బ్యాంక్ అకౌంట్ శాలరీస్ లాంటి నిబంధనలు పాటించకుండా స్కూల్ పేరు, సర్వీసు లేకపోయినా, బ్యాంక్ అకౌంట్స్ సరిచూడకుండా డిఇఒ అనేక మంది అనర్హులకు ఓటర్లుగా అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రైవేట్ కాలేజీ అధ్యాపకుల విషయంలో అటెండెన్స్, అకౌంట్స్ సరిచూచి మాత్రమే సంబంధిత అధికారి సంతకం చేయ్యాలన్నారు. ఆవిధంగా లేని వారిని అనర్హులుగా గుర్తించాలన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాలలో అనర్హులను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షుడు జివి కొండారెడ్డి, నాయకులు శ్రీరామ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



జేసీకి వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

కబడ్డీ పోటీలలో ప్రకాశం జోన్ క్రీడాకారుల ప్రతిభ

విజేతలను అభినందించిన ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన జగనన్న క్రీడా సంబరాలలో పురుషుల కబడ్డీ చాంపియన్స్ ట్రోఫీలో ప్రకాశం జోన్ బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం మొదటి బహుమతిని సాధించింది. ఈ క్రీడాకారులు రూ.5లక్షల నగదు బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా వైసిపి ఒంగోలు ఎమ్మెల్యే, మూడు జిల్లాల కో ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి గురువారం ఒంగోలులో నిర్వహించిన కార్యక్రమంలో క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోషియేషన్ అధ్యక్షుడు కుర్రా బాస్కరరావు, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు, ఒంగోలు నగర కార్పొరేటర్ ఈదర వెంకట సురేష్‌బాబు, చినగంజాం ఎంపిపి కోమట్ల అంకమ్మరెడ్డి, జట్ కోచ్, అంతర్జాతీయ క్రీడాకారుడు మారుప్రోలు గిరిబాబు, మేనేజర్, నేషనల్ కబడ్డీ క్రీడాకారుడు చెరుకూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



విజేతలను అభినందిస్తున్న ఎమ్మెల్యే బాలినేని